


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com


## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

బుధవారం 25 జూన్ 2025 | 14 పేజీలు


### అమాత్యుల పోరులో

# భంగపడ్డ కవ్వంపల్లి



- చివరి నిమిషంలో చేజారిన మంత్రి పదవి
- నిరాశా నిస్పృహల్లో క్యాడర్



సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి

ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన ఇద్దరు రాష్ట్ర మంత్రుల మధ్య కొనసాగుతున్న ఆధిపత్య పోరు కారణంగానే మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు మంత్రి పదవి దక్కలేదనే ప్రచారం జోరుగా సాగుతోంది. మలి దశ రాష్ట్ర మంత్రివర్గ విస్తరణతో మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేరు ఖరారైనప్పటికీ చివరి క్షణంలో అమాత్య పదవి చేజారిపోవడంతో మానకొండూర్ నియోజకవర్గంలోనే కాకుండా జిల్లా వ్యాప్తంగా పార్టీ శ్రేణులు డీలాపడ్డాయి. 2లో..

### గోదావరి, కృష్ణ నది జలాల వినియోగంపై

# అసెంబ్లీ వేదికగా చర్చ

- రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- 18 నెలల కాలంలో రైతుల సంక్షేమానికి లక్షా 4 వేల కోట్ల కోట్ల రూపాయల వ్యయం
- రైతు భరోసా విజయోత్సవ సభ కార్యక్రమానికి దుర్షెడ్ రైతు వేదిక నుంచి హాజరైన జిల్లా కలెక్టర్



సూర్య కరీంనగర్ ప్రతినిధి 2లో..



### ఆగస్టు 15 నాటికి భూ భారతి

# రెవెన్యూ సదస్సుల క్రింద వచ్చిన దరఖాస్తుల పరిష్కారం

- రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామ కృష్ణా రావు
- ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవం కార్యక్రమం విజయవంతం చేయాలి
- ప్రతి పట్టణంలో కనీసం 500 మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
- ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎస్



సూర్య కరీంనగర్ ప్రతినిధి 2లో..

# ప్రజల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- ఎస్సీ ఎస్టీ మైనారిటీ శాఖ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్
- అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు
- త్వరలోనే డిజిటల్ రేషన్ కార్డులు పంపిణీ



సూర్య పెగడపల్లి

పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయంగా పనిచేస్తుందని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ (మిగతా 8లో)

# అమాత్యుల పోరులో భంగపడ్డ కవ్వంపల్లి

## - చివరి నిమిషంలో చేజారిన మంత్రి పదవి

## - నిరాశా నిస్పృహల్లో క్యాడర్



**సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి**

కవ్వంపల్లికి పదవికి దక్కకపోవడంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తీవ్ర నిరాశకు గురయ్యారు. డాక్టర్ కవ్వంపల్లికి అడ్డుపడినోళ్లు, అందుకు గల కారణాలపై గ్రామస్థాయిల్లో చర్చలు సాగుతున్నాయి. రచ్చబండలు, గ్రామ కూడళ్ల వద్దనే కాకుండా టీస్టాళ్లు, హోటళ్లు, సెలూన్ షాపుల వద్ద ఇదే అంశాలపై చర్చోపచర్చలు సాగుతున్నాయి. కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు మంత్రి పదవి వచ్చినట్టు వచ్చి చివరి క్షణంలో చేజారిపోవడంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కంగుతి న్నారు. తమ అభిమాన ఎమ్మెల్యేకు మంత్రిపదవి రాకపోవడంతో వారిలో నిస్తేజం ఆవహించి తీవ్ర నిరాశ, నిస్పృహలకు లోనయ్యారు. మంత్రి పదవి విషయంలో కవ్వంపల్లి సత్యనారాయణ పార్టీ పెద్దల నుంచి కచ్చితమైన సందేశం అందుకున్నారనే విషయాన్ని తెలుసుకున్న పార్టీశ్రేణులు సంబురాలు జరుపుకున్నారు. క్యాంపు కార్యాలయం, జిల్లా కేంద్రంలోనే కాకుండా వివిధ మండల కేంద్రాల్లోనూ రాత్రి పొద్దుపోయే వరకు టపాసులు కాల్చి సంబురాలు జరుపుకున్నారు. మంత్రివర్గ విస్తరణకు ముందు రోజు టీవీ ఛానళ్లలో కవ్వంపల్లి పేరు ఖరారంటూ విస్తృత ప్రచారం జరిగింది. మరుసటి రోజు అన్ని దినపత్రికలు కూడా ఇదే విషయాన్ని ప్రముఖంగా ప్రచురించాయి. దీంతో కవ్వంపల్లికి మంత్రి పదవి ఖాయమనే అందరూ భావించారు. కానీ తెల్లారే సరికే సీన్ మారిపోయింది. కవ్వంపల్లికి వ్యతిరేకంగా కొందరు నాయకులు చక్రం తిప్పారు. ఫలితంగా ఆయనకు మంత్రివర్గ విస్తరణలో చోటు దక్కకుండాపోయింది. ప్రధానంగా పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబుల మధ్య చాలా కాలంగా కొనసాగుతున్న ఆధిపత్య పోరు ఇందుకు ప్రధాన కారణమని సర్వత్రా విమర్శలు వెల్లువెత్తు తున్నాయి. దీంతో హతాశులైన కవ్వంపల్లి అనుచరుల్లోనే కాకుండా పార్టీ నాయకులు, కార్యకర్తల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుంది. పార్టీ అధిష్టానం నిర్వాకంపై నిప్పులు చెరుగుతున్నారు. కష్టకాలంలో పార్టీ కోసం కష్టపడ్డ కవ్వంపల్లి కాదని మరొకరికి మంత్రిపదవి కట్టబెట్టడాన్ని బాహాటంగానే ప్రశ్నిస్తున్నారు.

### - పొన్నం, కవ్వంపల్లి మధ్య పొడసూపిన విబేధాలు

రాష్ట్ర బీసీ సంక్షేమం, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మానకొం డూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మధ్య అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. పొన్నం మంత్రి అయ్యాక వారి మధ్య బంధాలు మరింత బలపడ్డాయి. కొంత కాలంగా వారి మధ్య విబేధాలు పొడసూపాయనే ప్రచారం జోరుగా సాగుతోంది. కారణాలు ఏమైనప్పటికీ ఈ విబేధాలే కవ్వంపల్లి సత్యనారాయణ మంత్రిపదవి దక్కకపోవడానికి ఇదొక కారణమని పార్టీ శ్రేణులు,ప్రజలు భావిస్తున్నారు. దీనికి తోడు మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబుల మధ్య సఖ్యత లేకపోవడం,ఇద్దరి మధ్య ఆధిపత్య పోరు కొనసాగుతుండటం ప్రధాన కారణంగా చెప్పుకుంటున్నారు. ప్రభుత్వ విప్ గా కొనసాగుతున్న ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు జగిత్యాల ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి మొగ్గు చూపడం కవ్వంపల్లి సత్యనారాయణ కు కలిసిరాని అంశంగా చెప్పుకోవచ్చు.

### - అమాత్యుల మధ్య ఆదిపత్య పోరు అయోమయంలో కార్యకర్తలు

ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రుల మధ్య ఆధిపత్య పోరు చాలా కాలంగా సాగుతోంది. వీరి మధ్య వైరం కాంగ్రెస్ పార్టీ క్యాడర్‌కు శాపంగా మారింది. ఇద్దరు మంత్రులు ఉన్నారన్న మాటే గాని అభివృద్ధి పథకాలకు నోచుకోవడం లేదన్న అసంతృప్తిని పార్టీ నాయకులు, కార్యకర్తలు బాహాటంగానే వ్యక్తం చేస్తున్నారు. ఈ కారణంగానే కరీంనగర్ నియోజకవర్గం నామినేటెడ్ పదవులు కూడా పొందలేకపోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నామినేటెడ్ పదవులు పొందలేక, కనీసం ఇందిరమ్మ ఇళ్ల కమిటీల్లో స్థానం పొందలేక, అర్హులై ఉన్నప్పటికీ ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పొందలేక పోయామని కార్యకర్తలు దిగులు పడుతున్నారు. ఇప్పటి వరకు పెద్ద దిక్కుగా ఉన్న కవ్వంపల్లి సత్యనారాయణ మంత్రి పదవి రాదన్న నిరాశతో తమను పట్టించుకోకుంటే మా పరిస్థితి ఏమిటని కరీంనగర్ నియోజకవర్గ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. జిల్లా పార్టీ అధ్యక్షునికి విశేష సేవలందించిన డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కు కనీస న్యాయం జరగనప్పుడు తమను ఎవరు పట్టించుకుంటారన్నది వారి ఆందోళనకు కారణం. వివిధ పనుల నిమిత్తం ఈ ఇద్దరు మంత్రుల వద్దకు వెళ్లాలంటేనే నాయకులు కార్యకర్తలు జడుసుకుంటున్నారు. ఒక మంత్రి వద్దకు వెళితే మరో మంత్రికి కోపమని, ఈ కారణంగానే తాము మంత్రుల వద్దకు బాహాటంగా వెళ్లలేకపోతున్నామని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు వాపోతున్నారు.

### - లాబీయింగ్‌లో వెనుకబడ్డ కవ్వంపల్లి

లాబీయింగ్ ద్వారానే రాజకీయాల్లో త్వరితగతిన అందలం ఎక్కొచ్చనే విషయాన్ని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అంతగా విశ్వసించి ఉండరు. పార్టీ కోసం, ప్రజల కోసం కష్టపడి పని చేస్తే పదవులు వచ్చిపడతాయన్నదే ఆయన నమ్మకం కావొచ్చు. అందుకే డాక్టర్ కవ్వంపల్లి లాబీయింగ్ చేయడం కోసం పాకులాడలేదు. ఈ కారణంగానే ఆయన లాబీయింగ్ లో వెనుకబడ్డారు. మంత్రివర్గంలో మాదిగ సామాజికవర్గానికి స్థానం కల్పించాలని కోరుతూ ఆ వర్గానికి చెందిన ఎమ్మెల్యేలతో పలు ధపాలుగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర పార్టీ పెద్దలకు, ఢిల్లీలో పార్టీ జాతీయ నాయకులను కలిసి వినతులను అందించడానికి మాత్రమే కవ్వంపల్లి పరిమితమయ్యారే తప్ప మంత్రి పదవి కోసం ఆయన లాబీయింగ్ చేయకపోవడం ఇక్కడ గమనార్హం.

# గోదావరి, కృష్ణ నది జలాల వినియోగంపై అసెంబ్లీ వేదికగా చర్చ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

గోదావరి, కృష్ణ నది జలాల వినియోగం పై అసెంబ్లీ వేదికగా చర్చకు సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.మంగళవారం రైతులతో ముఖ్యమంత్రి ముఖాముఖి కార్యక్రమానికి దుర్షేడ్ రైతు వేదిక నుంచి జిల్లా కలెక్టర్ పమేల సత్పతి హాజరయ్యారు.సచివాలయం ఎదురుగా ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రైతు విజయోత్సవ సభ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి , డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క,శాసన మండలి వైస్ పర్సన్ గుత్త సుఖేందర్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, ఇతర మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు,సీఎస్ కె. రామ కృష్ణా రావు లతో కలిసి పాల్గొన్నారు.సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ 70 లక్షల పైగా రైతులకు కోటి 49 లక్షల పైగా ఎకరాలకు ప్రభుత్వం 9 రోజుల వ్యవధిలో 9 వేల కోట్ల రూపాయల రైతు భరోసా నిధులు జమ చేసిన నేపథ్యంలో ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. జడ్పిటీసీ స్థాయి నుంచి నేడు ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగిన తనకు ప్రతి ప్రజలు అండగా నిలిచిన తెలంగాణ రైతాంగానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భూమికోసం భుక్తి కోసం రైతాంగ పోరాటాలు జరిగాయని, గత పెండింగ్ పెట్టిన 7 వేల 625 కోట్ల రైతు భరోసా బకాయిలను ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల కాలంలోనే చెల్లించామని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు 25 లక్షల 35 వేల పైగా రైతులకు 20 వేల 617 కోట్ల రూపాయలు ఖాతాలలో జమ చేసి రెండు లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేశామని అన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చిన రోజు రైతులను రుణాలు నుంచి విముక్తి చేశామని అన్నారు.కొనుగోలు ప్రభుత్వ పరిధిలోని అంశం కాదని గత పాలకులు బాధ్యతలు నుంచి తప్పుకుంటే, ప్రజా ప్రభుత్వం రైతుల పండించిన



చివరి గింజ వరకు మద్దతు ధర పై కొనుగోలు చేయడమే కాకుండా సన్న వడ్లకు క్వింటాల్ 500 రూపాయల బోనస్ చెల్లించిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం అందించిన భరోసా మేరకు తెలంగాణ రైతాంగం వరి పండించడంలో పంజాబ్ హర్యానా రాష్ట్రాలను దాటిందని, 2 కోట్ల 80 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లను పండించిందని, గతంలో తాళ్ల పేరుతో రైతులకు 10 కిలోల వరకు కటింగ్ చేసేవారని, నేడు ఆ దోపిడి తమ ప్రభుత్వం పూర్తిగా నిలువరించిందని, రైతులకు మద్దతు ధర 48 గంటల్లో జమ చేస్తున్నామని అన్నారు.గతంలో వేలాది ప్రభుత్వ పాఠశాలలను మూసి వేసారని, విద్యార్థులకు ఎటువంటి నోటిఫికేషన్ ఇవ్వలేదని అన్నారు. గోదావరి, కృష్ణా నది జలాల పై చర్చకు ప్రతిపక్ష నాయకులు ముందుకు రావాలని, అసెంబ్లీలో చర్చకు స్పీకర్ కు లేఖ రాస్తే వెంటనే శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి అసెంబ్లీ ను సమావేశ పరుస్తారని అన్నారు. 2016 లో గోదావరి నది బనకచర్ల ప్రాజెక్టు అంకురార్పణ పడితే నేడు తమను విమర్శించడం పద్ధతి కాదని అన్నారు. రైతు ను రాజు చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. రాబోయే రోజుల్లో రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేస్తామని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా వ్యవసాయ అధికారి భాగ్య లక్ష్మీ , సంబంధిత అధికారులు, పాల్గొన్నారు. అనంతరం రైతు వేదిక వద్ద కలెక్టర్ మొక్కను నాటారు.

# ఆగస్టు 15 నాటికి భూ భారతి రెవెన్యూ సదస్సుల క్రింద వచ్చిన దరఖాస్తుల పరిష్కారం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఆగస్టు 15 నాటికి భూ భారతి రెవెన్యూ సదస్సుల క్రింద వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామ కృష్ణా రావు అన్నారు.మంగళవారం హైదరాబాద్ నుంచి సి.ఎస్ కే.రామ కృష్ణా రావు ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఆన్ లైన్ నుంచి అటవీ, పర్యావరణ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ హాజరయ్యారు. వన మహోత్సవం కార్యక్రమం, ఇందిరమ్మ ఇండ్ల, ఎరువుల లభ్యత, ఆయిల్ పామ్ పంట విస్తరణ, సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు, భూ భారతి దరఖాస్తుల పరిష్కారం వంటి పలు అంశాల పై సీఎస్ సుదీర్ఘంగా చర్చించి పలు సూచనలు చేశారు.రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామ కృష్ణా రావు మాట్లాడుతూ 2 లక్షల 30 వేల కు పైగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశామని, లక్షకు పైగా ఇండ్ల నిర్మాణ పనులు గ్రౌండ్ అయ్యాయని అన్నారు. పెద్ద వర్షాలు కురవడానికి ముందే మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్, బేస్మెంట్ స్థాయి వరకు నిర్మాణం జరిగేలా చూడాలని సీఎస్ సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం ఉచితంగా ఇసుక సరఫరా చేస్తూ సీనరేజీ చార్జీలను ప్రభుత్వం రద్దు చేసిందని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పెండింగ్ పనులు లబ్ధిదారులు పూర్తి చేసుకునేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని అన్నారు. ప్రస్తుతం ఎంత మేరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం జరిగిందో ఎంబీ రికార్డులను నమోదు చేసి లబ్ధిదారులకు ఇండ్లను కేటాయించాలని, ప్రభుత్వం మిగిలిన పనులు పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు లబ్ధిదారుల ఖాతాలో జమ చేస్తుందని అన్నారు. పిఎం ఆవాస్ యోజన అర్బన్ 2.0 క్రింద మనకు లక్షా 13 వేల ఇండ్లను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని, ప్రతి పట్టణం నుంచి కనీసం 500 మంది నిరు పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు. వన మహోత్సవం కార్యక్రమం క్రింద ఇండ్లకు పంపిణీ చేసే మొక్కల పెంపకం సైతం పరిశీలించాలని, మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని సీఎస్ కలెక్టర్ లకు సూచించారు. ప్రతి జిల్లా ప్రత్యేకమైన ప్రణాళికను సిద్ధం చేసుకుని వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించాలని, నాటిన మొక్కల వివరాలను ఎప్పటికప్పుడు జియో కో-ఆర్డినేట్స్ తో ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. ప్రతి జిల్లాలో ఎరువుల లభ్యత స్టాక్ పై రివ్యూ పెట్టాలని అన్నారు. జూలై వరకు అవసరమైన స్టాక్ ప్రస్తుతం అందు బాటులో ఉందని, సెప్టెంబర్ నాటికి అవసరమైన ఎరువుల స్టాక్ ప్రొక్యూర్ చేస్తున్నామని అన్నారు. ఎరువుల స్టాక్ ను ప్రత్యేక అధికారులను నియమించి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అన్నారు.రిటైల్ విక్రయాలను డిజిటలైజ్ చేయాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు. వ్యవసాయ సహకార సంఘాలు, ఎరువుల షాప్ వద్ద ఎక్కడ కొరత రాకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆగస్టు 15 నాటికి ఈ దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సీఎస్ ఆదేశించారు. డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి సీజనల్ వ్యాధులను నియంత్రించేందుకు జిల్లాల్లో పటిష్ట చర్యలు తీసుకోవాలని, కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించి సీజనల్ వ్యాధుల నియంత్రణ పై అవగాహన కల్పన, పర్యవేక్షణ వంటి పలు కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో వల్నరబుల్ ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి లక్షణాలు గల ప్రతి ఒక్కరికి పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ జరిగిన వారికి అవసరమైన చికిత్స అందించాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్లు లక్ష్మి కిరణ్, అశ్విని తానాజీ వాఖడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

బుధవారం 25 జూన్ 2025 3


# స్థానిక సంస్థల ఎన్నిల జిమ్మిక్కులే ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గులు,రైతుల పేరిట మోస సంబరాల ప్రభుత్వం

**- మానకొండూరు మాజీ ఎమ్మెల్యే డా.రసమయి బాలకిషన్**

**సూర్య. ఇల్లంతకుంట**

స్థానిక సంస్థల ఎన్నికల వున్నాయనే జిమ్మిక్కుల తో ఇందిరమ్మ ఇళ్లనిర్మాణానికి ముగ్గులు, రైతుల ను మోసం చేసేందుకు సంబరాలు జరుపుతున్న స్కాంగ్రెస్ ప్రభుత్వం అని మానకొండూరు మాజీ ఎమ్మెల్యే డా. రసమయి బాలకిషన్ అన్నారు. మంగళవారం మండల కేంద్రం లో పార్టీ కార్యాలయంలో మండల బి ఆర్ ఏస్ పార్టీ అధ్యక్షులు పల్లే నర్సింహా రెడ్డి అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే రసమయి హాజరయ్యారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారేంటిలను అమలు చేసేంతవరకు,ఇల్లురాని నిరుపేదల పక్షాన పోరాటం చేస్తామని హెచ్చరించారు.ప్రతి గ్రామంలో కాంగ్రేస్ నాయకులతో కమిటి వేసి కాంగ్రేస్ కార్యకర్తలకే ఇందిరమ్మ ఇండ్లు మంజూరి చేశారని, అర్హులకు అందలేదని



ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ నాయకులు స్థానిక సంస్థాగత ఎన్నికలలో ఓట్ల కోసం వస్తారని, అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఓట్ల కోసం అనేక హామీలు ఇచ్చి మోసం చేసిన కాంగ్రెస్ చేతిలో మరో సారి మోసపోవద్దన్నారు. ముఖ్యంగా రైతుల కు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిన కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్ నేతలపై కేసులు పెడుతూ, నోటీసులు ఇస్తూ ప్రజలను పక్కదారి పట్టిచ్చే ప్రయత్నం చేస్తుందన్నారు.రేపు 26న మానకొండూర్ మండల కేంద్రంలో జరిగే మహాధర్నా విజయవంతం చేసేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం ఇల్లంతకుంట ప్యాక్స్ ఇంచార్జ్ చైర్మేన్ గా బాధ్యతలు చేపట్టిన గొడుగు తిరుపతి అభినందనలు తెలుపుతూ శాలువ కప్పి సన్మానించారు.మండల కేంద్రంలో వంతడుపుల గ్రామానికి చెందిన బి ఆర్ ఏస్ పార్టీ సీనియర్ నాయకుడి శ్రీనివాస్ మెడికల్ షాప్ ను ప్రారభించారు. పొత్తూర్ గ్రామ బి ఆర్ ఏస్ పార్టీ శ్రీనివాస్ కు విద్యుత్ షాక్ తగిలి గాయాలు కాగా ఇంటికి వెళ్లి పరమార్శించారు.ఈ కార్యక్రమంలో జడ్పి మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు,మండల బిఆర్ఏస్ పార్టీ అధ్యక్షులు పల్లే నర్సింహారెడ్డి,రైతు బందు మాజీ అధ్యక్షులు చెరుకు రాజిరెడ్డి ,మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీలు, గ్రామశాఖ అధ్యక్షులు, సీనియర్ నాయకులు బీఆర్ ఎస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ

**సూర్య సిరిసిల్ల టౌన్**



జన సంఘ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ ను పురస్కరించుకొని బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యం లో మొక్కల పంపిణీకి శ్రీకారం చుట్టారు.రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు పల్లం అన్నపూర్ణ ఆధ్వర్యంలో డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదాన్ ను పురస్కరించుకొని సిరిసిల్ల ఆర్యవైశ్య సంఘం భవనం ముందు మొక్కల పంపిణీ ఈ సంద ర్భంగా అన్నపూర్ణ మాట్లాడుతూ 370 ఆర్టికల్ కు వ్యతిరేకంగా ఉద్యమి ంచిన మహెూన్నతమైన నేత శ్యాంప్రసాద్ ముఖర్జీ అని ఒకే దేశంలో ఇద్ద రు ప్రధానులు ఉండే సంస్కృతికి వ్యతిరేకంగా ఉద్యమించాడని,శ్యాంప్రసా ద్ ముఖర్జీ వర్ధంతిని పురస్కరించుకొని అమ్మ పేరుతో మొక్కల పంపిణీ చేపట్టినట్లుతెలిపారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్,కరీంనగర్ పార్లమెంట్ కో కన్వీనర్ ఆడెపు రవీందర్,మహిళా జిల్లా ప్రధాన కార్యదర్శి కర్నే హరీష,జిల్లా ఉపాధ్యక్షురాలు ఆసాని లావణ్య, పం డుగ మాధవి,సిరిసిల్ల పట్టణ మహిళా అధ్యక్షురాలు వేముల వైశాలి, కొన రావుపేట్ మండల మహిళా అధ్యక్షురాలు తీగల జయశ్రీ, బిజెపి సీనియర్ నాయకులు వంతడుపుల సుధాకర్, కొంపల్లి రాజేందర్,సిరిసిల్ల వంశీ,అభి పాల్గొన్నారు.

# రైతు భరోసా సంబరాలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



దేశ చరిత్రలోనే మొట్టమొదటిసారిగా 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయల రైతు భరోసా కింద రైతుల ఖాతాలో జమ చేసిన రాష్ట్ర ప్రభుత్వాన్ని హర్షిస్తూ సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు.పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ చౌక్ వద్ద పార్టీ శ్రేణులు సంబరాలు నిర్వహించారు.రైతు భరోసా కింద 9 రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో జమ చేయడానికి హర్షిస్తూ సీఎం రేవంత్ రెడ్డి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి చిత్ర పటాలకు పాలాభిషేకం నిర్వహించారు.అనంతరం టపాసులు పేర్చి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలో తొమ్మిది రోజుల్లో 145 కోట్ల రూపాయల రైతు భరోసా పథకం కింద రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయడం జరిగిందని తెలిపారు. మరోసారి రైతు ప్రభుత్వమని తేలిపోయిందన్నా రు.నాడు వైయస్ రాజశేఖర్ రెడ్డి రైతుల కోసం ఉచిత కరెంటు అమలు చేస్తే నేటి రేవంత్ రెడ్డి సర్కార్ రైతు భరోసాను అమలు చేస్తూ ముందుకు సాగుతున్నా రని అన్నారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ రైతులను రాజు చేయాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం నరసయ్య, ఆకునూరి బాలరాజు,ఆడేపు చంద్రకళ,కత్తెర దేవదాస్,బొప్పు దేవయ్య,ఏళ్లే లక్ష్మీనారాయణ,కల్లూరి చందన, గోనే శరణ్య,సూర దేవరాజు,వెంగళ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# అమెరికా దాడులను నిరసిస్తూ సిపిఐ నిరసన

**సూర్య సిరిసిల్ల టౌన్**



ఇరాన్ పై అమెరికా బాంబు దాడులను ఖండిస్తూ సిరిసిల్ల గాంధీచౌక్ లో సిపిఐ నాయ కులు కండ్లకు నల్లగంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. సిపిఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సిపిఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ చౌరస్తాలో కండ్లకు గంతలు కట్టు కొని నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మీడియాతో ఏలిగేటి రాజ శేఖర్,కడరీ రాములు మాట్లాడుతూ అంతర్జాతీయ చట్టాలను బేకదారు చేసి ఇరాన్ సార్వభౌమాధికారాన్ని దెబ్బతీసేలా అమెరికా దాడులు పాల్పడుతు ందని, ఇరాన్ అన్వాయుధాలను తయారు చేస్తున్నాయి అనడానికి తమ వద్ద ఎలాంటి ఆధారాలు లేవని అయినప్పటికీ అంతర్జాతీయ సంస్థ,ఇంటెలిజెంట్ సంస్థలు వెల్లడించిన అనువాయధాలు తయారు చేస్తుందని నెపంతో ఇరాన్ పై అమెరికా దాడి చేయడం సిగ్గు చేటని అన్నారు.ఉద్రిక్తతలను రెచ్చగొట్ట డమే అమెరికా పనిగా పెట్టుకుందని ఇరాన్ ను ధ్వంసం చేయడం పచ్చి మాసియాపై సామ్రాజ్యవాద అధిపత్యం చెలయించడానికి అమెరికా దుశ్చ ర్యలకు పాల్పడుతుందని ఇది ప్రపంచ శాంతికి భంగం కలిగించడంతో పాటు పచ్చిమాసియాపై ఆధారపడుతున్న భారతి వంటి దేశాలపై,సాధారణ ప్రజలపై జీవన ఉపాధిపై తీవ్రమైన ప్రభావం చూపుతుందని అన్నారు.ఈ సామ్రాజ్యవాద అమెరికా దుశ్చర్యను భారత ప్రభుత్వం ఖండించాలని అమె రికా ఇజ్రాయిల్ అనుకూల విదేశాంగ విధాన వైఖరి విడనాడి యుద్ధా న్ని ఆపడంలో భాగస్వామి కావాలని కోరారు.ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మీసం లక్ష్మణ్,తీపిరెడ్డి తిరుపతి రెడ్డి,మంద అనిల్ కుమార్,కుర్ర రాకేష్, సోమ నాగరాజు,అజ్జవేణు,సాయి పాల్గొన్నారు.

# రైతుల కళ్ళల్లో ఆనందం నింపడమే రేవంత్ రెడ్డి లక్ష్యం

**- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య**

**సూర్య, ఎల్లారెడ్డిపేట**



రైతుల కళ్ళల్లో ఆనందం నింపడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నరసయ్య అన్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతు భరో సాలో 15 ఎకరాలకు 9 వేల కోట్లు రూపాయలు రైతుల ఖాతాల్లో వేయ డంతో ఆనందం వ్యక్తం చేస్తూ ఎల్లారెడ్డిపేట పాత బస్టాండ్ లో రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా దొమ్మాటి నర్స య్య మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రైతుల కోసం ప్రత్యేకంగా ప్రణాళికలను ఏర్పరిచి వారిని బాగుపరచడమే తెలంగాణ కాం గ్రెస్ ప్రభుత్వ ఉద్దేశం అన్నారు. పేద ప్రజల కోసం సన్న బియ్యం ఇవ్వడం తో పాటు మహిళలను కోటీశ్వరులను చేయాలని దృఢ సంకల్పంతో ఈ ప్రభుత్వం ముందుకెళ్లడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాటి రామ్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు లు సద్ది లక్ష్మారెడ్డి, జిల్లా కార్యదర్శి లింగం గౌడ్, డైరెక్టర్లు చెట్పల్లి బాలయ్య, మెండే శ్రీనివాస్, లక్ష్మారెడ్డి, నారాయణరెడ్డి, సూడిద రాజేందర్, గంట చిన్న లక్ష్మి, నాయకులు నంది కిషన్ తదితరు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**సూర్య, ఎల్లారెడ్డిపేట**



యువత మత్తు పదార్థాలకు దోరంగా ఉండాలని ఎల్లారెడ్డి పేట ఎస్ఐ రమాకాంత్ అన్నారు. నషా ముక్త్ భారత అభియాన్ కార్యక్ర మంలో భాగంగా ఎల్లారెడ్డిపేట జిల్లా పరిషత్ హై స్కూల్ లో మాద కద్రవ్యాల నివారణ, వాటి వలన కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహనా కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని అధ్యాపకులకు సూచించారు. డ్రగ్స్, గంజాయి ఆనవాళ్లు కనిపిస్తే వెంటనే తమకు సమాచారం అందించాలన్నారు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగాన్ని అరికట్టడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

## ఇల్లంతకుంట ప్యాక్స్ ఇంచార్జి చైర్మన్ కు

# మండల అంబేద్కర్ సంఘం సన్మానం

**సూర్య. ఇల్లంతకుంట.**



ఇల్లంతకుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (ప్యాక్స్) ఇంచార్జి నూతన చైర్మన్ గా నియమితులైన గొడుగు తిరుపతి ని మండల అంబేద్కర్ సంఘాల అధ్యక్షులు తడకపల్లి భూమయ్య శాలువా కప్పి సన్మానించారు. మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మండల అంబేద్కర్ సంఘాల కార్యదర్శులు, సభ్యులు కలిసి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అంబేద్కర్ సంఘ నాయకులు రాగటి రమేష్, దమ్మనిమధు,సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీల్లో బోధనేతర పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**-మహిళా అభ్యర్థులు సంబంధిత మండలాల్లో దరఖాస్తు చేసుకోవాలి**

**-డీఈఓ వినోద్ కుమార్**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

జిల్లాలోని పలు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో బోధనేతర పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డీఈఓ వినోద్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఖాళీల వివరాలు ఇలా ఉన్నాయి.బోయిన్పల్లి కేజీబీవీలో హెడ్ కుక్ 1, చందుర్తి కేజీబీవీలో నైట్ వాచ్ ఉమెన్ 1, ముస్తాబాద్ కేజీబీవీలో అటెండర్ 1, రుద్రంగి. కేజీబీవీలో అసిస్టెంట్ కుక్1, వేములవాడ రూరల్ కేజీబీవీ మర్రిపల్లిలో అసిస్టెంట్ కుక్1, ఎల్లారెడ్డిపేట కేజీబీవీ అల్మాస్పూర్ లో అసిస్టెంట్ కుక్ 1, బోయిన్పల్లి టీజీఎంఎస్ బాలికల హాస్టల్ లో అసిస్టెంట్ కుక్ 2, ఇల్లంతకుంట టీజీఎంఎస్ బాలికల హాస్టల్ లో వాచ్ ఉమెన్1, కోనరావుపేట టీజీఎంఎస్ బాలికల హాస్టల్ లో అసిస్టెంట్ కుక్ 1 ఖాళీలు ఉన్నాయని డీఈవో పేర్కొన్నారు. అర్హత, ఆసక్తి ఉన్న మహిళా అభ్యర్థులు తమ తమ మండల కేంద్రాల్లోని విద్యా వనరుల కేంద్రాల్లో ఈ నెల 25 వ తేదీ నుంచి 27వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని డీఈఓ సూచించారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

# జగిత్యాల

బుధవారం 25 జూన్ 2025



## గ్రామాల్లో ప్రత్యేక పారిశుద్ధ పనులు చేపట్టాలి

**- కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**

**సూర్య ఇబ్రహీంపట్నం**



గ్రామాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, నేను కూడా పరిశుద్ధ పనుల్లో పాలుపంచు ఉంటానని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ అన్నారు. మంగళవారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం ఎంపీడీవో చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ మాట్లాడుతూ గ్రామాల్లో రియల్ హీరోలు పంచాయతీ కార్యదర్శులు అని సర్పంచులు లేనప్పటికీ పంచాయతీ కార్యదర్శులు శ్రద్ధతో పనులు చేస్తున్నారని తెలిపారు. సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉంది కాబట్టి గ్రామాల్లో ప్రత్యేకంగా పరిశుద్ధ పనులు చేపట్టాలని కోరారు. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని, ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణ పనులు వేగవంతంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మండలంలోని తిమ్మాపూర్ ఎర్రపూర్ గ్రామాలకు 33 కెవి సబ్ స్టేషన్లు మంజూరైనట్లు తెలిపారు. అమ్మక్కపేట సబ్ స్టేషన్ పరిధిలో తరచూ కరెంటు కోతలు విధిస్తున్నట్లు నాకు ఫిర్యాదులు వస్తున్నాయని కరెంటు కోతలు లేకుండా చూడాలని విద్యుత్ అధికారుల కు తెలిపారు. వర్షాకాలం ప్రారంభమైనందున చెరువులు కుంటల మరమ్మతులు ఇప్పటికీ చేపట్టలేదని ఫ్లడ్ కింద నిధులు మంజూరైనప్పటికీ సంబంధిత మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పనులు వేగవంతం చేయాలని ఫైల్ పై సంతకం చేసి అధికారులకు పంపినప్పటికీ అధికారుల నిర్లక్ష్యం వల్ల ఇప్పటికీ పనులు ప్రారంభం కాలేదని ఇరిగేషన్ శాఖ చెత్త శాఖ అని. అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇబ్రహీంపట్నంలో ఉన్న సబ్ డివిజన్ కార్యాలయంలో ఇరిగేషన్ శాఖ అధికారులందరూ అందుబాటులో ఉండాలని సిబ్బందిని కోరారు. హరితహారం పల్లె పకృతి వనంలో 18 నెలలుగా అధికారులు ఫెయిల్ అయ్యారని అన్నారు. కార్యక్రమంలో తాసిల్దార్ వరప్రసాద్, ఎంపీడీవో చంద్రశేఖర్, ఎంఈఓ మధు, వైద్యాధికారి అనిల్ కుమార్, ఆర్‌డబ్ల్యు ఎస్‌డిఈ ఆనంద్, ఇరిగేషన్ డిఈ దేవానందం, ఏఈలు అఖిల్, మల్లేశం, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## అతి ప్రాధాన్యమైన పనులకు అంచనాలు రూపొందించాలి

**- జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**

**- పనుల్లో నాణ్యత లోపం పట్ల అధికారులపై ఎమ్మెల్యే ఆగ్రహం**

**సూర్య, రాయికల్**



రాయికల్ పట్టణంలో అతి ప్రాధాన్యమైన పనులకు అంచనాలు రూపొందించాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ సంబంధిత అధికారులకు సూచించారు.రాయికల్ పట్టణంలోని 1,5,6,7,8 వార్డులలోఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కాలినడకన పర్యటించి,వార్డు సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. రాయికల్ పట్టణంలో ఆయా వార్డులలో 6 కోట్లతో జరిగిన పనులను పరిశీలించి,వార్డులలో అవసరమైన డ్రైనేజీ పనులు, సీసీ రోడ్లు,విద్యుత్ స్తంభాలు,వంతెన నిర్మాణం, పొలాల నుండి వెళ్లే ప్రధాన నాలా లను పరిశీలించి, పనులు పూర్తి చేయడానికి ముఖ్యమంత్రి రాయికల్ పట్టణానికి ఇటీవల 15 కోట్ల నిధులు మంజూరు చేశారని,అట్టి నిధుల నుండి ప్రణాళిక ప్రకారం ప్రజలకు అవసరమైన అతి ప్రాధాన్యమైన పనులను పూర్తి చేయాలని,అంచనాలు రూపొందించాలని సంబంధిత అధికారులకు సూచించారు.రాయికల్ మున్సిపల్‌లో శానిటేషన్ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.ఇటీవలి చేపట్టిన పలు అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపాల పట్ల ఇంజనీరింగ్ అధికారులపై అసంతృప్తి,ఆగ్రహం వ్యక్తం చేశారు.రాయికల్ పర్యటనలో భాగంగా సోమవారం రాత్రి రాయికల్ పట్టణంలోనే రాత్రి బస చేసి,ఉదయం పట్టణంలో పర్యటించారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ మనోహర్,ఎంపీడీవో చిరంజీవి,తహసిల్దార్ నాగార్జున,ఎంపీఓ సుష్మ, మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు,వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి అచ్యుత రావు,పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి,నాయకులు రవీందర్ రెడ్డి,కోల శ్రీనివాస్,పట్టణ,మండల నాయకులు మున్సిపల్ సిబ్బంది,ఏఈలు,ఆర్డబ్ల్యూఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**సూర్య కొడిమ్యాల**



కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం ధ్యేయంగా పనిచేస్తుందని మంగళవారం కొడిమ్యాల మండల కేంద్రంలో పర్యటించిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలిపారు. అప్పారావుపేట గ్రామానికి చెందిన పొన్నం హన్మంతు అలాగే నాచుపల్లి గ్రామానికి చెందిన బొడ్డేలి నాయకయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారికి రైతు భీమా పథకం ద్వారా ప్రభుత్వం ఇచ్చే ప్రమాద భీమా సహాయం 5,00,000/- రూపాయల ప్రొసీడింగ్ పేపర్లను అందిం చారు. తధానంతరం కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్‌లకు సంబందించిన 22,02,552/- విలువగల 22



చెక్కులను అందజేశారు ఈ కార్యక్రమంలో మండల అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా శక్తి కార్యక్రమాల ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదగాలి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల రూరల్ మండలం అన్నపూర్ణ మండల సమాఖ్య సమావేశం సెర్ప్ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించడం జరిగింది. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాల మహిళా సంఘాల సభ్యులు ఆర్థికంగా ఎదిగి ఆదర్శంగా ఉండాలని, అందుకోసం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పలు సంక్షేమ పతకాలను అందుకోవాలని, లకపతి దీదీ, లోకోస్ యాప్, పుస్తకాల నిర్వహణ, ఉల్లాస్-టాస్ సర్వే, ఆడిటింగ్ తదితర సెర్ప్ కార్యక్రమాలు, మండల సమాఖ్య నిర్వహణ, బాధ్యతలు తదితర అంశాలను జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు ద్యావన్ పల్లి. సరోజ, ప్రధాన కార్యదర్శి దుంపెట. గంగజల పరిశీలించడం జరిగింది.మండల ఎపియం వోదెల. గంగాధర్, సిసి. పి. గంగారాం, జి. శ్రీనివాస్,బి. మరియా, పి. విద్యాసాగర్, రూరల్ మండల సమాఖ్య అధ్యక్షురాలు మారు.సత్తవ్వ, అర్బన్ సమాఖ్య అధ్యక్షురాలు దేశావేని.గంగజల, శ్రీలత,కవిత, సునీత, సిబ్బంది పద్మ, సురేందర్, అన్ని గ్రామాల గ్రామ సమాఖ్య అధ్యక్షురాళ్లు తదితరులు హాజరయ్యారు.

## సూర్య విలేకరిని పరామర్శించిన బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ సురభి నవీన్

**సూర్య కోరుట్ల రూరల్**



పట్టణంలోని ఎకిన్‌పూర్ 6వ వార్డ్ వాస్తవ్యులు సూర్య విలేఖరి విలేకరి గోరుమంతుల నారాయణ అనారోగ్య కారణాల వల్ల కాలు తీసివేయడంతో వారి నివాసానికి వెళ్లి ఆయనను, కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యం ఉండాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ వారితోపాటు బీజేపీ, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ ని నిర్మూలించడంలో విద్యార్థులు ముందుండాలి

**- సిఐ ఎ రాం నర్సింహారెడ్డి**

**సూర్య ఎండపల్లి**



డ్రగ్స్‌ని నిర్మూలించడంలో విద్యార్థులు ముందుండాలనీ సిఐ ఎ.రాం నర్సింహారెడ్డి విద్యార్థులకు సూచించారు. జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్(ఐపీఎస్) ఆదేశాల మేరకు వెల్గటూర్ పోలీస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా విచ్చేసిన ధర్మపురి సిఐ ఎ.రాంనరసింహ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులకు డ్రగ్స్,గంజాయి,మత్తు పదార్థాలు సేవించడం వలన జరిగే అనర్థాల గురించి వివరిస్తూ. సైబర్ నేరాలు, ట్రాఫిక్ నియమాల గురించి అవగాహన కల్పించడం జరిగింది అనంతరం విద్యార్థులతో కలిసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు,ఈ కార్యక్రమంలో వెల్గటూర్ ఇంచార్జి ఎస్ఐ ఎం. శ్రీధర్ రెడ్డి, ట్రైని ఎస్ఐ సతీష్ పోలీస్ సిబ్బంది, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కొడిమ్యాలలో ప్రెస్ క్లబ్ ప్రారంభించిన ఎమ్మెల్యే

**సూర్య కొడిమ్యాల**



కొడిమ్యాల మండల కేంద్రంలో మంగళవారం రోజున చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం టియుడబ్ల్యూజేహెచ్ 143 ప్రెస్ క్లబ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులకు శాశ్వత ప్రెస్ క్లబ్ భవనాన్ని త్వరలోనే ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బూర్ల రమేష్, గౌరవ అధ్యక్షులు సతీష్ రావు ఫ్యాక్స్ చైర్మన్‌లు రాజనర్సింగ రావు, రవీందర్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ జీవన్ రెడ్డి,తాసిల్దార్ కిరణ్ కుమార్,ఎంపీడీవో స్వరూప, సిఐ నీలం రవి,ఎస్ఐ సందీప్,నాయకులు నారాయణ గౌడ్,ప్రభాకర్ రెడ్డి,శ్రీనివాస్ గౌడ్, ప్రెస్ క్లబ్ సభ్యులు గంగాధర్,మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ కళాశాలలో ఫీజుల దోపిడి అరికట్టాలి

**- ఎఐఎస్ఎఫ్ జగిత్యాల సమితి**

**సూర్య జగిత్యాల అర్బన్**

ఇంటర్మీడియట్ కళాశాలల్లో ఫీజుల దోపిడీ అరికట్టాలని ఎఐఎస్ఎఫ్ జగిత్యాల సమితి నాయకులు డిమాండ్ చేశారు. జగిత్యాల జిల్లాలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ కళాశాలలో అధిక ఫీజులు వసూలు బుక్స్ నీట్ ఐఐటీ జేఈఈ మెయిన్స్ మోదలగు వంటి దోపిడీలను నిరసిస్తూ మంగళవారం జగిత్యాల జిల్లా డిఐఈవో కార్యాలయంలో అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేయడం జరిగింది. ఇంటర్ కళాశాలలో ఫీజుల దోపిడి అరికట్టాలి బుక్స్ యూనిఫాం మెటీరియల్స్ కనీసం ఫీజుల బోర్డు కూడా లేవు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ విద్య వ్యాపారం చేస్తున్నారు అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పట్టణ సమితి సభ్యులు రామ్ చంద్ర, సంజయ్, కార్తీక్ విఘ్నేష్ శ్రీశాంత్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
పెద్దపల్లి
బుధవారం 25 జూన్ 2025



# మొక్కలు నాటడం భావితరాలకు స్ఫూర్తి...

## - ఏక్ పెడ్ మా కే నామ్ జిల్లా ఇంచార్జ్ సోమారపు లావణ్య

**సూర్య-పెద్దపల్లి రూరల్**

అమ్మ పేరుతో ఒక మొక్క నాటాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపుమేరకు బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ సూచన మేరకు పెద్దపల్లి రూరల్ మండల అధ్యక్షులు వేల్పుల రమేష్ ఆధ్వర్యంలో తుర్కల మద్దికుంట గ్రామంలో అమ్మ పేరుతో ఒక మొక్క కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏక్ పెడ్ మా కే నామ్ జిల్లా ఇంచార్జ్ సోమారపు లావణ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రాణుల మనుగడకు ప్రకృతే ఆధారం, ఆ ప్రకృతిని కాపాడలంటే ప్రతి ఒక్కరూ



మొక్కలు నాటి ప్లాస్టిక్ భూతాన్ని, కాలుష్య రక్కసిని తరిమలని అన్నారు. పర్యావరణంలోని జీవ రాశులన్నింటి మనుగడకు మొక్కలు కీలకం. వన మహోత్సవం నిర్వహిస్తూ అమ్మ పేరుతో ఒక మొక్క నాటాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామ గ్రామాన మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఉద్యమంలా పాల్గొని సామాజిక చైతన్యం చాటాల్సిన తరుణమిది అన్నారు. ఈ కార్యక్రమంలో తంగెడ రాజేశ్వరరావు, కావేటి రాజగోపాల్, పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు పెంజర్ల రాకేష్, ఎర్రోళ్ల శ్రీకాంత్ బీజేవైఎం మండల అధ్యక్షుడు మామిడి ఉమేష్ బూత్ అధ్యక్షులు వేల్పుల శ్రీనివాస్, తాడ్వాయి శ్రీధర్ రెడ్డి, సీనియర్ నాయకులు ముత్యాల మొగిలి, సందనవేనా తిరుపతి, కంపెల్లి వెంకటస్వామి, మామిడి శ్రీకాంత్, ముక్కెర మహేష్ విలాసాగరం, కిరణ్ కుమార్ ముక్కెర అజయ్, కంది స్వామి వేల్పుల కుమార్, మధుకర్ భగవత్ తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నోటీసు అందచేత

**సూర్య సెంటినరీ కాలనీ**



కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకు వస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జూలై-09 వ తేదీన నిర్వహించే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నోటీసు ను సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూ) వర్కింగ్ ప్రెసిడెంట్ డి.బ్రహ్మానందం, ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న మంగళవారం కొత్తగూడెం సింగరేణి హెడ్ ఆఫీస్ లో జిఎం (పర్సనల్) కవితా నాయుడుకి, సివిల్ హెచ్ఓడి వెంకటేశ్వర్లు కు వినతి పత్రం అందచేశారు. కేంద్ర ప్రభుత్వం 100 సంవత్సరాలుగా కార్మిక వర్గం కొట్లాడి సాధించుకున్న చట్టాలను మార్చడం చేస్తున్న క్రమంలో 29 కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా తీసుకురావడానికి నిరసిస్తూ 12 గంటల పని విధానాన్ని అమలుకు కుట్రలు చేస్తున్న పద్ధతులను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా కార్మిక వర్గం సమ్మెకు కాంట్రాక్టు కార్మికులు కూడా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు ఎన్.సంజీవ్, లచ్చున్న పాల్గొన్నారు.

# సివిల్స్ లాంగ్ టర్మ్ శిక్షణ కోసం దరఖాస్తులు సమర్పించాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

సివిల్స్ సర్వీసెస్ లాంగ్ టర్మ్-2026 (ప్రిలిమ్స్ కమ్ మెయిన్స్) పరీక్షా కొరకు ఉచిత శిక్షణకు జూలై 8 లోగా దరఖాస్తు సమర్పించాలని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి మంగళవారం తెలిపారు. డిగ్రీ పాసైన బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఈబీసీ పెద్దపల్లి జిల్లా అభ్యర్థులు సివిల్ సర్వీసెస్ ఉచిత శిక్షణ కోసం జులై 8 లోపు వెబ్ సైట్ www.tgbcstudycircle.cgg.gov.in నందు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కోచింగ్ తరగతులు 2025 జూలై 25 నుండి 2026 ఏప్రిల్ 30 వరకు కొనసాగుతాయని, మొత్తం 150 మంది అభ్యర్థులకు కోచింగ్ ఇవ్వనుండగా, అందులో 100 మందికి గాను జులై 12న నిర్వహించే ఆన్ లైన్ స్క్రీనింగ్ టెస్ట్ ద్వారా ప్రతిభావంతులైన విద్యార్థులను ఎంపిక చేస్తారని, మరో 50 మంది అభ్యర్థులను ఇంతకు ముందు యూపిఎస్సీ ద్వారా నిర్వహించిన సివిల్ సర్వీసెస్ (ప్రిలిమ్స్) పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన వారిని నేరుగా తీసుకొనబడతారని, వారు సంబంధిత పత్రాలతో జూలై 8లోగా టి.జీ.బీ.సీ. స్టడీ సర్కిల్, లక్ష్మీ నగర్ కాలనీ, సైదాబాద్, హైదరాబాద్ 500059 నందు దరఖాస్తును సమర్పించాలని సూచించారు. ప్రవేశం పొందిన అభ్యర్థులకు లాడ్జింగ్ భోజన, రవాణా ప్రయోజనం కోసం నెలకు ఐదు వేలు, బుక్ ఫండ్ నిమిత్తం ఐదు వేల రూపాయలను ఒక్కసారి ఇవ్వబడతాయని, గ్రంథాలయ సదుపాయం కూడా కల్పించినట్లు తెలిపారు. ఈ ఉచిత శిక్షణ హైదరాబాదులో ఉంటుందని, అభ్యర్థులు సంబంధిత ధృవపత్రాలతో ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, ఇతర వివరాల కొరకు 0878-2268686 టెలిఫోన్ నెంబర్‌కు కార్యాలయ వేళల్లో ఫోన్ చేయాలని రంగారెడ్డి పేర్కొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వన మహోత్సవం

**సూర్య - పెద్దపల్లి రూరల్**




మండలంలోని పెద్దకల్వల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వన మహోత్సవంలో భాగంగా ప్రిన్సిపల్ డాక్టర్ కె.లక్ష్మీ నరసయ్య, అధ్యాపకులు విద్యార్థులు కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ చెట్లు మానవ మనుగడకు దోహదం చేస్తాయని, కాలుష్యాన్ని తగ్గిస్తాయని అన్నారు. చెట్లను మనం నాటి వాటిని రక్షిస్తే అవి మనల్ని రక్షిస్తాయి అని అన్నారు. కళాశాలలో వన మహోత్సవంలో భాగంగా ప్రతి సంవత్సరం మొక్కలు నాటె కార్యక్రమాన్ని నిరంతరంగా కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు బి.మురళి, డాక్టర్ ఏ నారాయణ, ఎన్సిసి ప్రోగ్రాం అధికారి శ్రీలత, డాక్టర్ జి పురుషోత్తం, డాక్టర్ మారుతి పాల్గొన్నారు.

# రైతు భరోసాపై వీడియో కాన్ఫరెన్స్


**సూర్య ఎలిగేడు**



ఎలిగేడు, సుల్తాన్ పూర్, ధూళికట్ట, క్లస్టర్ లో మంగళవారం సాయంత్రం రైతు వేదికల్లో జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో రైతులు పాల్గొని వీక్షించారు. రైతు భరోసా నిధులను 9 రోజుల్లో 9 వేల కోట్లు పూర్తిగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమచేసిన సందర్భంగా రైతు భరోసా విజయోత్సవాలను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హైదరాబాద్ నుండి దృష్యాశ్రవణ మాద్యమం ద్వారా రైతులకు సందేశం ఇచ్చారు. ఈ పెట్టుబడి రైతుల వ్యవసాయ అవసరాలకు ఉపయోగపడుతాయాని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ గోపు విజయభాస్కర్ రెడ్డి, మండల వ్యవసా య అధికారి యం.ఉమాపతి, కరెంట్ ఎ.ఈ. సంపత్, ఏపీఎం సుధాకర్, aeo సురేష్, శరణ్య, గణేష్, అర్సనపల్లి వెంకటేశ్వర రావు, సత్యం రావు, కొండ తిరుపతి గౌడ్, లక్ష్మణ్, రవి, మల్లయ్య, రైతులు పాల్గొన్నారు.

# సుల్తానాబాద్ మున్సిపల్ బిజెపి అధ్యక్షుడిగా కూకట్ల నాగరాజు

**సూర్య- సుల్తానాబాద్**





సుల్తానాబాద్ మున్సిపల్ బిజెపి అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన కూకట్ల నాగరాజును నియమిస్తూ పెద్దపల్లి జిల్లా బిజెపి అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి ఉత్తర్వులు జారీ చేసారు. 45 మంది సభ్యులతో కూడిన సుల్తానాబాద్ మున్సిపాలిటీ బిజెపి నూతన కమిటీని మంగళవారం జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవ రెడ్డి ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా ఎనగందుల సతీష్, గజభింకర్ పవన్, ఎలవేని తిరుపతి, బూసారపు సంపత్, ప్రధాన కార్యదర్శులుగా కందునూరి కుమార్, గుడ్ల వెంకటేష్, కార్యదర్శులుగా బుర్ర సతీష్ గౌడ్, వేముల శ్రీనివాస్, కొయ్యడ శ్రీకాంత్, పోచంపల్లి ఈశ్వర్, కోశాధికారిగా రామిడి రవీందర్‌లతో పాటు 34 మంది కార్యవర్గ సభ్యులను నియమించారు. పట్టణంలోని ప్రతి వార్డులో, ప్రతి బూత్ లలో భారతీయ జనతా పార్టీ పటిష్టత కోసం నూతన కమిటీ పని చేయాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి బలోపేతం కోసం పని చేసి అధిక సంఖ్యలో స్థానాలు గెలుచుకోవాలని బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవ రెడ్డి సూచించారు.

# తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు జమ చేసిన ఘనత కాంగ్రెస్‌దే

## - రైతు భరోసా సంబురాల్లో మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని 74 లక్షల మంది రైతుల ఖాతాల్లో 9 రోజుల్లో 9 వేల కోట్లు జమ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ అన్నారు. మంగళవారం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఖాతాల్లో రైతు భరోసానిధులు జమ చేయడంతో కాంగ్రెస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా టపాసులు కాల్చి సీట్లు పంచిపెట్టారు. అనంతరం మండల కేంద్రంలోని రైతు వేదికలో దృశ్య శ్రావణ మాధ్యమం వీసీ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేరుగా రైతులతో మాట్లాడే కార్యక్రమాన్ని తిలకించారు. అనంతరం సారయ్య గౌడ్ తో పాటు పలువురు నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో రైతు ప్రభుత్వం కొనసాగుతుందని రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలను కొనసాగిస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 74 లక్షల మంది రైతులకు 9 రోజుల్లో 9 వేల కోట్లు, కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని 13వేల 500 మంది రైతులకు 15 కోట్ల 50 లక్షలు రూపాయలు జమ చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, ఏవో నాగార్జున, ఏఈఓలు,కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గాజన వేన సదయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి మునీర్, నాయకులు ఎండి సజ్జు, బంగారు రమేష్, పోచాల సదానందం గౌడ్, ఎండి ఖలీమొద్దీన్, రావి సదానందం, మొగిలి సదానందం,చలిగంటి రామచంద్రం, పోట్యాల మొండయ్య, ఆరేల్లి రమేష్, సబ్బని రాజమల్లు, ముస్కు శ్రీనివాస్, నేదురు రమేష్, ఎండి రహీం, ఏనగంటి రవి, రానవేన రవి, రాజ్ కుమార్,రవీందర్, సురేష్, రామచంద్రం, శ్రీశైలం, రాజు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు పనులు ప్రారంభం

**సూర్య, సెంటినరీ కాలనీ**

సూర్య ఎఫెక్ట్

పెద్దపల్లి-మంథని ప్రధాన రహదారి సెంటినరీ కాలనీ తెలంగాణ చౌరస్తాలో ఆర్ & బి రోడ్డు పనులు ప్రారంభం అయ్యాయి. ఈ నెల 16వ తేదీన ఆర్ & బి రోడ్డుకు గ్రహణం వీడేది ఎన్నడు-దుమ్ము ధూళితో ఇబ్బందులు అనే కథనం సూర్య దినపత్రిక లో ప్రచురితమైంది. ఈ కథనానికి స్పందించిన ఆర్ అండ్ బి అధికారులు రోడ్డు పనులను వెంటనే



ప్రారంభించారు. దీంతో స్థానికులు హర్షం వెల్లబుచ్చారు.

# కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి అక్రమాలు జరిగాయి

## - మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు

**సూర్య, కరీంనగర్**

కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి అక్రమాలు జరిగాయని...నాణ్యత లోపంతో నిర్మాణం చేశారనే విషయంపై విచారణ జరుగుతుండటం ప్రజల కళ్ళకు కనబడుతుందని కరీంనగర్ నగరపాలక సంస్థ మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పై వాఖ్యలు చేయడం హాస్యాస్పదం అన్నారు. ఎమ్మెల్యే గంగుల కమలాకర్ వాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. సాక్షాత్తు 10 సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా పని చేసిన కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జస్టిస్ ముందు విచారణ ఎదుర్కోవల్సి వచ్చిందంటే దేనికి నిదర్శనమో గంగుల చెప్పాలని ప్రశ్నించారు. ప్రస్తుతం కాళేశ్వరం ప్రాజెక్టు గత రెండు సంవత్సరాల కాలం నుండి ఏ స్థాయిలో ఉందో ప్రజలందరికి తెలుసని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మొదటి నుండి ఒకే విధంగా మాట్లాడుతున్నారని...జరిగిన వాస్తవాలపై మాత్రమే వాఖ్యలు చేస్తున్నారని స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు రెండు సంవత్సరాలు వాడుకలో లేకపోయిన తెలంగాణ రాష్ట్రంలో ఏ విధంగా పంటలు పండాయో అన్న విషయాన్ని సంజయ్ స్పష్టంగా చెప్పడం జరిగిందని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు లేకుంటే బీఆర్ఎస్ పార్టీ ఏమైనా ట్యాంకర్ల ద్వారా ఇంటింటికి, పంటలకు సరఫరా చేశారా...? అన్న విషయాన్ని గంగుల కమలాకర్ తెలుపాలని ఎద్దేవ చేశారు. పై నుండి ఎల్లంపల్లి ప్రాజెక్టు వచ్చిన నీరు ఉందో అవి మిడ్ మానేరు, మల్లన్న సాగర్, రంగనాయక సాగర్, లోయర్ మానేరు నుండి సూర్యపేట, కోదాడ వరకు నీరు సరఫరా అయిన మాట వాస్తవమా కాదా అని నిలదీసారు. రెండు సంవత్సరాలు కాళేశ్వరం లేకున్నా నీరు ఎక్కడి నుండి వచ్చిందని ప్రశ్నించారు. ప్రాజెక్టులు కట్టడాన్ని ఎవరు తప్పు పట్టడం లేదు కానీ... నిర్మాణంలో దరిగిన అవకతవకలపై బీజేపీ స్టాండ్ ఏమిటనే విషయాన్ని బండి సంజయ్ స్పష్టం చేశారని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టులో పని చేసిన ఇంజనీర్లు ఏ విధంగా అవినీతి నిరోధక శాఖ చుట్టు తిరుగుతున్నారో ప్రజలందరికి కనబడుతుందని మండి పడ్డారు. వందల కోట్ల ఆస్తులతోటి అధికారులు ఏ విధంగా పట్టు బడుతున్నారో ప్రజలకు కనబడుతుందని అన్నారు.



ఎక్కడి నుండి అంత డబ్బు అధికారుల చేతికి వచ్చిందో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. ఇంత అవినీతి జరిగిన కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీస్కోకపోవడానికి కారణం ఏమిటని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధిని శంకిస్తున్నామని తెలిపారు. ఈ విషయంలో ఎలాంటి కుమ్మక్కు ఒప్పందాలు జరిగాయో అన్న విషయాన్ని మాత్రమే బండి సంజయ్ ప్రశ్నించారని... అనుమానం వ్యక్తం చేశారని అన్నారు. కాళేశ్వరం అవినీతిని తేల్చడం కాంగ్రెస్ ప్రభుత్వంతో కాకపోతే సెంట్రల్ బ్యూరో ఇన్వెస్టిగేషన్ కు అప్పగించాలని బండి సంజయ్ కోరారని గుర్తు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఒక్కటే దొరికిందా.... ఎస్ ఎల్ బిసి కూలింది... ఇంకేదో జరిగింది అంటూ.... గంగుల కమలాకర్ వాఖ్యలు చేస్తున్నారు.... అసలు విచారణ చేయాల్సింది ఎవరు రాష్ట్ర ప్రభుత్వం కాదా....? అన్నారు. వాటి పై రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయకుండ గంగుల కమలాకర్ కేంద్ర మంత్రి బండి సంజయ్ ని ప్రశ్నించడం ఎంత దుర్మార్గం అని మండి పడ్డారు. గంగుల కమలాకర్ మీరు డిమాండ్ చేయాల్సింది ఎస్ ఎల్ బి సి మీద విచారణ చెయ్యాలని కాదు... కరీంనగర్ లో జరిగిన విషయాల మీద డిమాండ్ చేయాలని నిప్పులు చెరిగారు. కరీంనగర్లో మీ హయాంలో వందల కోట్ల రూపాయలతో కట్టిన చెక్ డ్యాంలు కొట్టుకు పోయాయి... దానికి కారణం ఎవరనే విషయం పై గంగుల కమలాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయాలే. మీకు చిత్తశుద్ధి ఉంటే... ప్రాజెక్టులు సక్రమంగా నిర్మాణం చేయాలనే ఆలోచన ఉంటే కరీంనగర్ నియోజకవర్గం కట్టిన చెక్ డ్యాంలు ఎన్ని కొట్టుకు పోయాయో ఎంత ప్రజాధనం దుర్వినియోగం జరిగిందని డిమాండ్ చెయ్యాలని అన్నారు. 221 కోట్లతో నగరంలో కేబుల్ బ్రిడ్జ్ నిర్మాణం జరిగింది... ప్రస్తుతం కేబుల్ బ్రిడ్జ్ పై నుండి వాహనాలు నడిచే పరిస్థితి లేదు... దానికి కారణం ఎవరు వంతెన అలా కావడానికి కారకులు ఎవరు అన్న విషయం పై విచారణ జరపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయాలే. గత నాలుగు సంవత్సరాల కాలంగా మానేరు రివర్ ఫ్రంట్ అంటూ కలవర పడ్డారు కదా.... రివర్ ఫ్రంట్ పనులు ఎలా సాగుతున్నాయి.... వాటిలో ఎక్కడ నాణ్యత లేదు... అధికారుల అంచనాలు సరిగా లేవు... అవినీతి జరుగుతుంది అనే విషయాల మీద విచారణ జరపాలని గంగుల కమలాకర్ ఎందుకు డిమాండ్ చేయరు అని నిలదీశారు. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటే ఎక్కడ అవకతవకలు జరిగాయో అక్కడ విచారణ జరపాలని మా బీజేపీ పార్టీ తరుపు మేము డిమాండ్ చేస్తున్నాం. బండి సంజయ్ కుమార్ కరీంనగర్ అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్గా మారారని అన్నారు. కేంద్ర మంత్రి మనోహార్ లాల్ కట్టర్ ను తీసుకొచ్చి... వందల కోట్ల రూపాయల నిధులతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభం చేయించిన ఘనత కేవలం బండి సంజయ్ దన్నారు. కరీంనగర్ ప్రజల చిరకాల వాంఛ అయిన రైల్వే ఓవర్ బ్రిడ్జ్ ను తెచ్చింది బండి సంజయ్ అన్నారు. కరీంనగర్ రైల్వే స్టేషన్ అభివృద్ధి చేసి... కొత్తపల్లి రైల్వే స్టేషన్ను జంక్షన్గా మార్చింది కేవలం బండి సంజయ్ అన్నారు. కరీంనగర్ జాతీయ రహదారులను అభివృద్ధి చేసి... ప్రారంభోత్సవాలకు సిద్ధం చేస్తుంది బండి సంజయ్ మాత్రమే అన్నారు. జగిత్యాల రహదారిని వందల కోట్లతో ప్రారంభం చేయబోతుంది బండి సంజయ్ గారు అని అన్నారు. కరీంనగర్ లో సీఆర్ఎఫ్ నిధులతో రోడ్ల పనులు జరగడానికి కారణం బండి సంజయ్. వివిధ పథకాల కింద కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు జరుగుతున్నాయంటే కారణం బండి సంజయ్ అన్నారు. ఇవన్ని కూడ ప్రజలకు తెలిసినటువంటి సత్యాలని స్పష్టం చేశారు. మీ లాగా కేవలం సిఎంఆర్ ఎఫ్ చెక్కులు తప్పా.... వేరే అభివృద్ధి పనుల చేయకుండా ఉండేటువంటి నాయకులు బండి సంజయ్ కాదన్నారు. బండి సంజయ్ మీద వాఖ్యలు చేసే నైతిక హక్కు గంగుల కమలాకర్ కు లేదని ధ్వజమెత్తారు. బీజేపీ పార్టీ స్టాండే.... బండి సంజయ్ స్టాండ్ అని స్పష్టం చేశారు. మీకు చిత్తశుద్ధి ఉంటే మీ ఆయాంలో కరీంనగర్ నియోజకవర్గం లో జరిగిన అభివృద్ధి పనుల అవకతవకల పై విచారణ కొసం డిమాండ్ చేయాలని మండి బడ్డారు. ఈ మీడియా సమావేశంలో బీజేపీ మాజీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుంటకాలువను పరిశీలించిన ఏ ఈ

**సూర్య, కోరుట్ల రూరల్**



మండలంలోని యూసఫ్ నగర్ గ్రామంలో కొత్త కుంట, బంధం కాలువ, మాటు కాలువకు సంబంధించిన పలు సమస్యలపై ఇరిగేషన్ శాఖ అధికారులతో కలిసి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ గుగ్గిళ్ళ సురేష్ గౌడ్ పరిశీలించినారు. ఈ సందర్భంగా గ్రామంలో గల కొత్తకుంట దగ్గర షట్టర్ల నిర్మాణం, బంధం కాలువ దగ్గర పడిన గండి పూడ్చడం, మత్తడి వద్ద మాటు కాలువ దగ్గర పడిన గండి సమస్యలను ఇరిగేషన్ శాఖ ఎ.ఇ.రాజశేఖర్, సిబ్బంది మతీన్కు తెలియజేసిన సురేష్ గౌడ్, గంగపుత్ర సంఘ సభ్యులు. అనంతరం ఇరిగేషన్ శాఖ అధికారులను ఈ పనులకు సంబంధించిన ప్రతిపాదనలు త్వరగా సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపించి కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నర్సింగ్ రావు సహకారంతో త్వరగా అనుమతులు ఇప్పించి పనులు పూర్తిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గంగపుత్ర సంఘ సభ్యులు ఆర్మూర్ తుక్కయ్య, చిట్యాల రెడ్డి, సత్యనారాయణ, మాసుల నరసయ్య, నరేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నెరవేరిన పసుపు బోర్డు కల రైతుల్లో హర్షం

### - ప్రారంభానికి విచ్చేయున్న కేంద్ర హోం శాఖ మంత్రి

**సూర్య, కోరుట్ల రూరల్**



ఇందూరు జిల్లా వాసులకల ఎంపి అరవింద్ కృషితో నెరవేరి, పసుపు బోర్డు కేంద్రీయ కార్యాలయాన్ని ప్రకటించి ఈనెల 29వ తేదీన కేంద్రీయ కార్యాలయం ప్రారంభోత్సవానికి కేంద్ర హోం మంత్రి వర్యులు అమిత్ షా వస్తున్నారని ప్రారంభం అనంతరం రైతు సమ్మేళనం బహిరంగ సభలో పాల్గొంటారని నియోజకవర్గ రైతులు ప్రజలు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని నలుపై సంవత్సరాల చిరకాల కలరైతుల చిరకాల కాంక్షనీ నెరవేర్చిన భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీకి కేంద్ర హోంశాఖా మంత్రి వర్యులు అమిత్ షాకి, ఇందూరు పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురికి, జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, కోరుట్ల నియోజకవర్గం రైతుల పక్షాన, ప్రజల పక్షాన, ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ పాల్గొన్నారు.

## టియుడబ్ల్యూజె ఐజేయు మూడవ మహాసభ సన్నాహక సమావేశం

**సూర్య, జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా కేంద్రం లోని ప్రెస్ క్లబ్లో టియుడబ్ల్యూజె, ఐజెయూ జగిత్యాల జిల్లా శాఖకు సంబంధించిన మహాసభ సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో మొదటగా ఇటీవల వరంగల్ ఈనాడు జిల్లా ప్రతినిధి దత్తు రెడ్డి ఆకస్మికంగా మృతి చెందగా రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. అనంతరం టియూడబ్ల్యూజే మూడవ మహాసభ సన్నాహక సమావేశం జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు చీటీ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఎన్నికల నిర్వహణ అంశంపై రాష్ట్ర, జిల్లా నాయకులు సీనియర్ పాత్రికేయుల సూచనల మేరకు జులై 9న జరగబోయే మహాసభ నిర్వహణ ఏర్పాట్ల కొరకై పలు నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో టియూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జె సురేంద్ర కుమార్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగుల గోపాలచారి, జిల్లా కార్యదర్శి ఎ.ప్రదీప్ కుమార్ ల తోపాటు పాత్రికేయులు పాల్గొన్నారు.

## సెల్ ఫోన్లను అప్పగించిన చొప్పదండి పోలీస్

**సూర్య, చొప్పదండి**




పోగొట్టుకున్న సెల్ ఫోన్లను అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో పట్టుకొని బాధితులకు అప్పగించారు. చొప్పదండి పోలీసులు. చొప్పదండి పట్టణానికి చెందిన కల్లెం బాపురెడ్డి, పులిపాక ప్రభాకర్ తమ సెల్ఫోన్లను గత నెలలో ఒకరు, ఈ నెలలో ఒకరు పోగొట్టుకున్నారు. ఈ విషయం పై చొప్పదండి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీస్లు సిఈఐఆర్ పోర్టల్ ద్వార పోగొట్టుకున్న సెల్ఫోన్ను గుర్తించి మంగళవారం ఇద్దరికి చొప్పదండి ఎస్ ఐ నరేష్ రెడ్డి, ఏఎస్ఐ సమ్మయ్య లు అందచేసారు. ఈ సందర్భంగా టెక్ టీమ్ మహిళా కానిస్టేబుల్ శ్రీజను ఎస్ఐ అభినందించారు. ఎవరైన తమ సెల్ఫోన్లను పొగుటుకుంటే ఫిర్యాదు చేయాలనీ సిఈఐఆర్ పోర్టల్ ద్వార గుర్తించి అప్పగిస్తామని ఎస్ఐ నరేష్రెడ్డి తెలిపారు.

## మాదక ద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు

**సూర్య, వీణవంక/శంకరపట్నం**




మండల కేంద్రంలోని కేశవపట్నం తెలంగాణ మోడల్ పాఠశాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు మాదక ద్రవ్యాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా కేశవపట్నం ఎస్ఐ కె. శేఖర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడకుండా తగిన జాగ్రత్తలను తీసుకోవాలని అన్నారు. అలాగే యువత ఎక్కువగా డ్రగ్స్ కు అలవాటు పడి వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి వి. సరిత మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావిభారత పౌరులని, విద్యార్థి దశలోనే పిల్లలను మంచి మార్గంలో నడిపించాలని, మన చుట్టూ జరుగుతున్నటువంటి కొన్ని అనైతిక కార్యక్రమాలపై విద్యార్థులకు అవగాహన కల్పించి యువత డ్రగ్స్, గంజాయి లాంటి మాదకద్రవ్యాలకు అలవాటు పడకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉన్నారు.

## సవరణ

రామగుండంలో జరిగిన ఒక సంఘటనకు సంబంధించి మా ఎడిషన్లో 22.06.2025 పేజీ 13న ప్రచురించబడిన ఒక కథనంలో అనుకోకుండా ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ (IOCL) పేరును ప్రస్తావించి, వ్యక్తులను IOCL ఉద్యోగులుగా పేర్కొన్నట్లు మా దృష్టికి వచ్చింది. ఈ సంఘటనలో IOCLకి ఎటువంటి ప్రమేయం లేదని, వ్యాసంలో పేర్కొన్న వ్యక్తులు IOCL ఉద్యోగులు కాదని మేము స్పష్టం చేయాలనుకుంటున్నాము. మునుపటి నివేదిక తప్పుడు సమాచారం ఆధారంగా ప్రచురించబడింది. వాస్తవ వాస్తవాలను ప్రతిబింబించదు. ఈ లోపం వల్ల ఏర్పడిన గందరగోళం, ప్రతిష్ఠ ప్రభావానికి ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్, దాని ఉద్యోగులకు ఈ సవరణ ద్వారా తెలియజేయడమేమనగా భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలను నివారించడానికి అన్ని చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాము.

**- సూర్య, గోదావరిఖని**

### ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో

# జాతీయ విద్యా విధానం – 2020

### - లక్ష్యాలు, అమలు, ఫలితాలపై ఒక రోజు సదస్సు

**సూర్య, కరీంనగర్**



తెలంగాణలోని ప్రఖ్యాత విద్యా సంస్థ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వయం పాలిత), కరీంనగర్లో జాతీయ విద్యా విధానం (ఎన్.ఈ.పి) 2020 పై అవగాహన పెంచే ఉద్దేశంతో ఒకదిన సదస్సు ఘనంగా నిర్వహించబడింది. ఈ సదస్సులో ముఖ్య వక్తగా హాజరైన డా. ఎన్. ధర్మేందర్ విజిటింగ్ ప్రొఫెసర్,(ఐ.బి.స్), ఎన్.ఈ.పి-2020 ప్రధాన లక్ష్యాలను వివరిస్తూ, దీని ద్వారా విద్యా రంగంలో సమూల మార్పులు సాధ్యమవుతాయన్నారు. విద్యార్థుల బహుళ మేధా అభివృద్ధి, జీవన నైపుణ్యాల పెంపు, స్వతంత్ర అధ్యయన పద్ధతులు, సాంకేతికత వినియోగం తదితర అంశాలపై వివరణ ఇచ్చారు. సభకు కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.వరలక్ష్మి అధ్యక్షత వహించారు. ఆమె మాట్లాడుతూ ఎన్.ఈ.పి.అమలుతో విద్యార్థులకు దేశీయ స్థాయిలోనే కాక అంతర్జాతీయ స్థాయిలో అవకాశాలు కలుగుతాయి. ఇది ఒక సమగ్ర, లోతైన, యోగ్యత ఆధారిత విద్యా విధానం అని పేర్కొన్నారు. సదస్సు మహిళా సాధికారత సెల్ కన్వీనర్ డా. రాజని దేవి, అంతర్గత నాణ్యత నిర్ధారణ విభాగం (IQAC) కోఆర్డినేటర్ డా.ఎం.కల్పన, సమన్వయంలో నిర్వహించడం జరిగింది. పరీక్షల పరిశీలనాధికారి డా. శ్రీనివాస్ రెడ్డి (CoE), అకడమిక్ కోఆర్డినేటర్ డా. నల్ల మనోజ్ కుమార్, డాక్టర్ విద్యా,డాక్టర్ సతీష్ (ఏ. సి. ఓయా), డాక్టర్ మొగిలి కీలక పాత్రలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా.బి.తిరుపతి, నారాయణ,డాక్టర్ శ్రీనివాస్ డా.సుజాత, రాధ కృష్ణ, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులకు NEP పై అవగాహన కల్పించడంతోపాటు, అమలులో ఉన్న ప్రయోజనాలు, బహుళ ప్రవేశ, నిర్గమ మార్గాలు, నైపుణ్యాభివృద్ధి కేంద్రాల ఏర్పాటుపై సమగ్ర చర్చ జరిగింది. ఈ సమావేశం విద్యార్థులు, అధ్యాపకులు, నిర్వాహకులలో నూతన విద్యా విధానం పట్ల నమ్మకం పెంపొందించడంతో పాటు, దాని విజయవంతమైన అమలుకు దోహదపడేలా ప్రేరణనిచ్చిందని నిర్వాహకులు తెలిపారు.

## నూతన ఎస్ఐని ఘనంగా సన్మానించిన దళిత సంఘాలు

**సూర్య, వీణవంక/ శంకరపట్నం**



కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కేశవపట్నం స్థానిక పోలీస్ స్టేషన్లో నూతనంగా ఎస్ఐ బాధ్యతలు చేపట్టిన కే.శేఖర్ రెడ్డి, స్థానిక పోలీస్ స్టేషన్లో మర్యాదపూర్వకంగా మండల దళిత సంఘం నాయకులు కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు మాజీ తెలంగాణ అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు మెరుగు శ్రీనివాస్, పలువురు యువకులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలపై విద్యార్థులకు పోలీస్ అవగాహన

**సూర్య, చొప్పదండి**



డ్రగ్ అవేర్నెస్ వీక్లో భాగంగా మంగళవారం చొప్పదండి పట్టణం లోని గీత ఇంగ్లీష్ మీడియం స్కూల్లో మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా చొప్పదండి పోలీసు వారి ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల అవగాహనపై స్లొగన్స్, వ్యాస రచన పోటీ నిర్వహించారు. ఈ పోటీలో పాల్గొని ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఎస్ఐ నరేష్ రెడ్డి బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వలన కలిగే నష్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులతో మాధక ద్రవ్యాలకు బానిసలు కాకుండా, మాధవ ద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రార్థన చేయించారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి ఎస్ఐ నరేష్ రెడ్డి, బ్లూకోల్ట్స్ కానిస్టేబుల్ అరవింద్, కానిస్టేబుల్ సృజన్కుమార్, హెూంగార్డ్ దేవయ్య, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## కరీంనగర్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు పదవీకాలం పొడిగింపు

**సూర్య, కరీంనగర్ టౌన్**



కరీంనగర్ కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ కరీంనగర్ యొక్క PIC కమిటీ పదవి కాలాన్ని పొడిగిస్తూ G.o.rt.no.285 తేదీ 23/6/2025 రోజున ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినది. కమిటీని పొడిగించిన ప్రభుత్వానికి ముఖ్యంగా ఈ కమిటీ పొడిగింపు ఆదేశాలు ఇచ్చినటువంటి మంత్రి పొన్నం ప్రభాకర్, ఇన్చార్జి మంత్రి, వ్యవసాయ కోఆపరేటివ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఈ నియమకానికి సహకరించిన అధికారులకు, అనధికారులకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు కరీంనగర్ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, కరీంనగర్ చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

## అన్నదాత సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**- రాష్ట్రంలోని 25 లక్షల మంది రైతులకు 20 వేల కోట్ల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది**

**- చొప్పదండి శాసనసభ్యుడు మేడిపల్లి సత్యం**

**సూర్య, గంగాధర**



అన్నదాత సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం అన్నారు. గంగాధర మండలం మధురనగర్ చౌరస్తాలో రైతులు, స్థానిక నాయకులతో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన హైమాస్ లైట్లను ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్రంలోని రైతుల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే రాష్ట్రంలోని 25 లక్షల మంది రైతులకు వేల కోట్ల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. రైతు భరోసా క్రింద తొమ్మిది రోజుల్లో 9 వేల కోట్ల పెట్టుబడి సహాయాన్ని రైతుల ఖాతాల్లో జమ చేసిన ఘనత ప్రజా ప్రభుత్వానిది ప్రభుత్వానిది. దేశంలో ఏ రాష్ట్రంలో ఖర్చు చేయని తెలంగాణ రాష్ట్రంలోని రైతుల సంక్షేమానికి కోట్లు ఖర్చు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. 5వందల రూపాయలకే సిలిండర్ ఇస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలు, రైతులకు పెద్ద కొడుకు లాగా అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులకు చొప్పదండి నియోజకవర్గం ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. ఎంపీడీఓ రాము ఎమ్మెల్యే ను సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, రైతులు, మహిళలు పాల్గొన్నారు.

## విద్యార్థికి పుస్తకాలు అందజేత

**సూర్య, కొత్తపల్లి**



తండ్రి లేని చిన్నారికి పుస్తకాలు అందజేసి తమ ఉదారత చాటుకున్నారు. కొత్తపెల్లి మండలంలోని ఎలగందల్ గ్రామానికి చెందిన మిట్టపెల్లి శ్రీధర్ అనారోగ్య కారణాలతో 2021లో మృతి చెందారు. శ్రీధర్ కు ఇద్దరు కుమారులు పెద్దాబ్బాయి విద్వాన్ 5వ తరగతి, చిన్నాబ్బాయి సాద్విక్ 2వ తరగతి చదువుతున్నాడు. శ్రీధర్ మరణం తర్వాత భార్య కళ్యాణి పిల్లలను తమ అమ్మ వల్ల ఇంటి వద్దే ఉంటు ఆసిఫ్ నగర్ సరస్వతి విద్యా విహార్ హైస్కూల్లో చేర్పి చదివిస్తున్నారు. ఒంటరి మహిళా ఆర్థిక ఇబ్బందులతో భాధ పడుతుంటే కొత్తపల్లి మండల కేంద్రానికి చెందిన సాఫ్ట్ వేర్ ఉద్యోగి చిట్యాల శ్రీనివాస్ తన స్వంత డబ్బులతో విద్యార్థికు పుస్తకాలు కొనుగోలు చేసి అందిజేసి తన ఉధారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ జీవితంలో స్థిర పడిన వారు ఒకరికి చేయూత అందజేస్తే సమాజంలో అందరూ బాగుంటారని చెప్పారు. చదువు భవిష్యత్తును మారుస్తుందని బాగా చదువుకోవాలని విద్యార్థికి సూచించారు. ఈ కార్యక్రమంలో సామాజికవేత్త ఆదర్శ రైతు చిట్యాల శ్రీనివాస్, పెంటి శ్రీకాంత్, గాజుల తిరుపతి తదితరులు ఉన్నారు.

## డ్రగ్స్ నిర్మూలన మీద అవగాహన కార్యక్రమం

**సూర్య, తిమ్మాపూర్**



కరీంనగర్ పోలీస్ కమిషనర్ సూచనల మేరకు తిమ్మాపూర్ మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ విద్యార్థులకు డ్రగ్స్ నిర్మూలన మీద అవగాహన కార్యక్రమం ఎల్ఎండి కాలనీ పోలీసులు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై శ్రీకాంత్ గౌడ్ విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలను తెలియజేశారు. ఇందులో భాగంగా సొసైటీ మీద డ్రగ్స్ ప్రభావం మీద వ్యాసరచన పోటీని నిర్వహించడం జరిగింది.

## మున్సిపల్ కమిషనర్కు కార్మికుల సమ్మె నోటీస్

**సూర్య, హుజురాబాద్**



జూలై 9న దేశ వ్యాప్తంగా జరుగుతున్న సమ్మెలో తాము పాల్గొనున్నట్లు తెలంగాణ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు మున్సిపల్ కమిషనర్ సమ్మయ్యకు సమ్మె నోటీస్ ను మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు ఎండి. అజ్జు, ఉపాధ్యక్షులు ఆర్. సరోజన, కోశాధికారి రాజేశ్వరి, ప్రచార కార్యదర్శి బొరగాల కుమార్, సభ్యులు కుమార్, సులోచన, అన్నపూర్ణ, ముక్క బిక్షపతి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహశీల్దార్కు సన్మానం

**సూర్య, వీణవంక**



వీణవంక మండలానికి నూతన తహశీల్దార్గా అంబటి రజిత బాధ్యతలు స్వీకరించాగ మంగళవారం మండల కాంగ్రెస్ నాయకులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షులు సాహెబ్ హుస్సేన్, దేవస్థాన ధర్మకర్త జున్నుతుల మధుకర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చింతల హరీష్ రెడ్డి, సమ్మిరెడ్డి, ఉపేందర్ రెడ్డి, జగన్ రెడ్డి, గట్టయ్య, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలకు ఎంపికైన శిశుమందిర్ విద్యార్థులు

**సూర్య, కరీంనగర్ టౌన్**



శ్రీ సరస్వతీ శిశుమందిర్ హై స్కూల్, కరినగర్ విద్యార్థులు కిక్ బాక్సింగ్ టోర్నమెంట్లో విశేష ప్రతిభ కనబరిచారు. తాజాగా నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో పాఠశాల విద్యార్థులు అద్భుతమైన ఫలితాలు సాధించారు. భవానీ 2 బంగారు పతకాలు, 1 రజత పతకం, అధిరాజ్ 1 బంగారు పతకం, అఖిల 1 బంగారు పతకం సాధించారని పాఠశాల ప్రిన్సిపాల్ రాజమౌళి తెలిపారు. వీరందరూ ఈ నెల 28, 29వ తేదీలలో మహబూబ్ నగర్లో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారు. విద్యార్థుల కృషి, పట్టుదల వల్ల ఈ విజయాలు సాధ్యమయ్యాయని, రాష్ట్ర స్థాయిలోనూ ఉత్తమ ప్రతిభను కనబరచాలని ఆకాంక్షించారు. పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు విద్యార్థులను అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని పాఠశాల కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి ఇతర కమిటీ సభ్యులు తెలిపారు.

## హుజురాబాద్లో కాంగ్రెస్ సంబరాలు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు భరోసాను 9 రోజుల్లో 9వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో వేయడం గొప్ప విషయం అన్నారు. కాంగ్రెస్ రైతులకు రైతుల పక్షపాతి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డ్రగ్స్ తో నష్టాల పై విస్తృత ప్రచారం కల్పించాలి

**-కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ -మాదక ద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు**

**-వైద్య ఆరోగ్య శాఖ లోని కౌన్సిలర్ ల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి**

**-మాదక ద్రవ్యాల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై ఎస్పీ తో కలిసి సమీక్షించిన కలెక్టర్**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

జిల్లాలో మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ సంబంధిత అధికారులను ఆదేశించారు.మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై మంగళవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఎస్పీ మహేష్ బి గీతే , సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా నార్కోటిక్ కంట్రోల్ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్.డి.పి.ఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాధక ద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి చేయాల్సిన విస్తృత ప్రచారం వంటి పలు అంశాలను సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ మాట్లాడుతూ, డ్రగ్స్, మాదకద్రవ్యాల నియంత్రణ కోసం జిల్లా నార్కోటిక్ సమావేశంలో పాల్గొనే ప్రతి శాఖ ప్రత్యేక కార్యచరణ రూపొందించుకొని అమలు చేయాలని సూచించారు. జిల్లాలో కొంతమంది వస్త్ర పరిశ్రమ కార్మికులు మద్యానికి బానిసై అప్పుల బాధతో ఆత్మహత్య



చేసుకుంటున్నారని, ఇలా జరగకుండా స్థానిక కౌన్సిలర్ ల ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ను ఆదేశించారు. జిల్లాలో ఉన్న కస్తూర్బా గాంధీ విద్యాలయాలు, మోడల్ పాఠశాలలు, వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో డ్రగ్స్, మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై వైద్య అధికారులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించేలా చర్యలు తీసుకోవాలనీ వైద్యారోగ్య శాఖ అధికారులకు సూచించారు. ఆసుపత్రిలో డీ అడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేసి, అవసరమైన వారికి ఇక్కడ చికిత్స అందించాలని కలెక్టర్ సూచించారు. అటవీ శాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములు పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. జిల్లా లోని ఆసుపత్రులు, మెడికల్ షాపులలో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని కలెక్టర్ డ్రగ్ ఇన్స్ పెక్టర్ కు సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో వారం రోజుల వరకు మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో విద్యార్థులకు , యువతకు,ప్రజలకు ,విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, యువత గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు. విద్యాసంస్థల్లో యాంటీ ర్యాగింగ్ కమిటీలు ఏర్పాటు చేసి ర్యాగింగ్ మొదటి దశలోనే కట్టడి చేయాలని, కళాశాలల యాజమాన్యాలు విద్యార్థుల అలవాట్లను, నడవడికను ఎప్పటికప్పుడు గమనించాలని సూచించారు. ఈ సందర్భంగా జాగ్రత్త!! మాదక ద్రవ్యాలు..మీ జీవితాన్ని నాశనం చేస్తాయి...డ్రగ్స్ కు నో చెప్పండి అనే పోస్టర్లు రిలీజ్ చేశారు. సమావేశంలో డీఎం హెచ్ ఓ రజిత, డీఏఓ అఫ్జల్ బేగం, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన సిపి గౌస్ ఆలం

**సూర్య జమ్మికుంట**

కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని జమ్మికుంట పోలీస్ స్టేషన్‌ను మంగళవారం కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హుజురాబాద్ ఏసీపీ మాధవి ఇన్స్పెక్టర్ రామకృష్ణ లు పూలమొక్కలను అందించి కమీషనర్‌కు స్వాగతం పలికారు. అనంతరం సాయుధ దళ పోలీసుల గార్డు అందించిన గౌరవ వందనం స్వీకరించారు. పోలీస్ స్టేషన్ హాజరు ఉన్న సిబ్బంది పరేడ్‌ను పర్యవేక్షించి, పరిసరాలను పరిశీలించారు. సిబ్బందికి అందించిన కిట్లను తనిఖీ చేసి, కేటాయించబడిన రెయిన్‌జాకెట్ వంటి వాటిని సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని ముఖ్యమైన మరియు రద్దీ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన 14 సీసీ కెమెరాలను పోలీస్ కమీషనర్ ప్రారంభించారు. ఈ కెమెరాలన్నీ పోలీస్ స్టేషన్‌లోని కమాండ్ కంట్రోల్ రూమ్‌కు అనుసంధానించబడి, 24 గంటలపాటు రికార్డు అయ్యేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని చోట్ల సీసీ కెమెరాల సంఖ్యను పెంచుతామని జమ్మికుంట ఇన్స్పెక్టర్ రామకృష్ణ వెల్లడించినట్లు కమీషనర్ తెలిపారు. కెమెరాల ఏర్పాటుకు కృషి చేసిన ఇన్స్పెక్టర్ రామకృష్ణను పోలీస్ కమీషనర్ ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం పోలీస్



స్టేషన్ ఆవరణలోని పలు కేసుల్లో పట్టుబడి స్వాధీనంలో ఉన్న వాహనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడి, వారికి కేటాయించిన విధులు, రికార్డుల నిర్వహణ, సీసీటీఎన్ఎస్ లో నమోదైన కేసుల వివరాలను సక్రమంగా పొందుపరచాలని సూచించారు. తెలంగాణ పోలీసులు వినియోగించే సీసీటీఎన్ఎస్ - 2.0, పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, ఈ-సమన్ల జారీ, టీఎస్-కాప్, హెచ్ఆర్ఎంఎస్, ఈ-సాక్ష్య, టెక్ డాటం, ఐరాడ్ దర్పణ్, సీఈఐఆర్, సైబర్ క్రైమ్‌లో ఆర్థిక, ఆర్థికేతర నేరాలు, సీడీఆర్, పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్, బాడీ వార్న్ కెమెరాలు వంటి అన్ని రకాల సాఫ్ట్‌వేర్ అప్లికేషన్లపై పూర్తి స్థాయిలో పట్టు సాధించి, వాటిని రోజువారీ విధుల్లో విరివిగా వినియోగించాలని ఆదేశించారు.ఎఫ్.ఐ.ఆర్ ఇండెక్స్‌ను పరిశీలించి, పెండింగ్ కేసులపై సమీక్ష జరిపారు. వాటికి గల కారణాలను తెలుసుకొని, త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. నమోదైన సైబర్ నేరాల గురించి తెలుసుకొని, విజిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. జమ్మికుంట పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలను సెక్టార్లుగా, సబ్-సెక్టార్లుగా విభజించి, వాటికి గ్రామ పోలీస్ అధికారులను కేటాయించాలని ఆదేశించారు.నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్‌లో అన్ని రకాల విధులను సక్రమంగా నేర్చుకోవాలన్నారు. రికార్డు నిర్వహణ, సీసీటీఎన్ఎస్, రిసెప్షన్, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్, పెట్రోలింగ్, సమన్లు వంటి విధులను సీనియర్ల ద్వారా తెలుసుకోవాలని సూచించారు. నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరని తెలిపారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెలా వారికి సంబంధించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఏసీపీ మాధవి, జమ్మికుంట టౌన్ ఇన్స్పెక్టర్ రామకృష్ణలతో పాటు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు భరోసాతో జిల్లా రైతులకు 145 కోట్ల లబ్ది

**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

జిల్లాలోని అన్నదాతలకు రైతు భరోసా పథకం కింద 145 కోట్లకు పైగా డబ్బులు వారి బ్యాంక్ ఖాతాల్లో జమ అయ్యాయని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ మంగళవారం ఒక ప్రకటనలో వెల్లడించారు.ఖరీఫ్ వానాకాలం సీజన్ సాగు కోసం రైతులకు ఉపయోగపడేలా రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా కింద నిధులు విడుదల చేస్తుందని తెలిపారు. మంగళవారం వరకు జిల్లాలోని 13 మండలాల పరిధిలోని 1,24,292 మంది రైతుల బ్యాంక్ ఖాతాల్లో 145,24,03,068 రూపాయలు జమ అయ్యాయని పేర్కొన్నారు.





# సూర్య విలేకరిని పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్

**సూర్య కోరుట్ల రూరల్**

కోరుట్ల రూరల్ సూర్య పత్రిక విలేకరి గోరుమంతుల నారాయణ ఆర్థిక అనారోగ్యాలతో కాలుతీసి వెయ్యగా ఆయన స్వగృహానికి వెళ్లి వారిని పరామర్శించి తక్షణ సహాయంగా ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ అందించినారు. మీరు ధైర్యంగా ఉండాలని, మేమంతా మీతో ఉన్నామని నారాయణకు ఎమ్మెల్యే సంజయ్ సూచించారు.

# ప్రజల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**(మొదటి పేజి తరువాయి)**

కుమార్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదిక లో మంగళవారం 375 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగులు, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ మంత్రి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయంగా పనిచేస్తుందని, ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేరుస్తుందని అన్నారు. రేషన్ ద్వారా సన్న బియ్యం ఇస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెసేనని, తొలి జాబితాలో పేరు లేకున్నా అర్హులు ఎవరైనా ఉంటే, వారందరికీ ఇండ్ల మంజూరు చేసే బాధ్యత నాపై ఉందని మంత్రి భరోసా ఇచ్చారు. తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రూపాయల రైతు భరోసా నిధులు మంజూరు చేసి తమ ప్రభుత్వం రైతు ప్రభుత్వమనిఏ నిరూపించుకున్నామని అన్నారు. గత పదేళ్ళలో ఒక్క కొత్త రేషన్ కార్డు ఇవ్వలేదని కానీ మా ప్రజా ప్రభుత్వం లో కొత్త రేషన్ కార్డులు, సన్న బియ్యం ఇస్తున్న తమ ప్రభుత్వం పై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలు మానుకోవాలన్నారు. సంక్షేమ పథకాల విషయంలో అర్హులు ఎవరు అధైర్య పడవద్దని సంక్షేమ విషయంలో ప్రతి పేదవారికి న్యాయం చేసే బాధ్యత మాపై ఉందన్నారు. జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ మాట్లాడుతూ ఇందిరమ్మ కమిటీల ద్వారా అర్హులైన వారిని గుర్తించి వారికి ఇండ్ల మంజూరు చేశామని లబ్ధిదారులు వీలైనంత త్వరగా పనులు మొదలు పెట్టాలన్నారు. ప్రతి సోమవారం ఇంటి పనిని బట్టి డబ్బులు మంజూరు అవుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ రఘువరణ్,ఆర్ డి ఓ మధుసూధన్,ఎంపిడిఓ శ్రీనివాస్ రెడ్డి,తహశీల్దార్ రవీందర్,మార్కెట్ కమిటీ చైర్మన్ రాములు గౌడ్,వైస్ చైర్మన్ సత్తి రెడ్డి,నాయకులు తాటిపర్తి ప్రభాకర్ రెడ్డి,ఒరుగలి శ్రీనివాస్, సంధి మల్లారెడ్డి, కడారి తిరుపతి, అమీరి శెట్టి మల్లారెడ్డి, పూసాల తిరుపతి, సింగ సాని విజయలక్ష్మి స్వామి, చెట్ల కిషన్, అనిల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవలతోనే ప్రత్యేక గుర్తింపు.

**- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్.**

**- బదిలీ పై వెళుతున్న అదనపు ఎస్పి భీమ్ రావుకి ఆత్మీయ వీడ్కోలు.**

**సూర్య జగిత్యాల**




బదిలీ లో భాగంగా కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కి వెళుతున్న అదనపు ఎస్పి భీమ్ రావు ని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ శాలువా తో సన్మానించి ఆత్మీయ వీడ్కోలు తెలిపారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీడ్కోలు కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో అదనపు ఎస్పీగా పనిచేసిన భీమ్ రావు సేవలు అభినందనీయమని అన్నారు. ప్రభుత్వ అధికారులు ఉత్తమ సేవలందిస్తే గుర్తింపు పొందుతారనే దానికి భీమ్ రావు ఒక నిదర్శనమని అన్నారు.జిల్లాలో జరిగిన అసెంబ్లీ, పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎలక్షన్స్ ఇతర గ్రూప్ పోటీ పరీక్షల్లో నిర్వహణలో పోలీస్ శాఖ తరపున చేయవలసిన భద్రతాపరమైన ఏర్పాట్లు పూర్తిచేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా విజయవంతంగా నిర్వహించడానికి ఎంతో కృషి చేశారని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీ సర్వసాధారణమని ఎక్కడ విధులు నిర్వహించిన అంకిత భావంతో వృత్తి ధర్మాన్ని నిర్వర్తించి పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం అదనపు ఎస్పి భీమ్ రావు మాట్లాడుతూ జిల్లా లో సుమారు 22 నెలల పాటు నిర్వర్తించిన విధులు సంతృప్తి నిచ్చాయని పోలీస్ అధికారులు, సిబ్బంది సహకారం మరువలేనిది అని అన్నారు. సమర్థవంతంగా పనిచేసి మధుర స్మృతులతో బదిలీ పై వెళ్లడం ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో డిఎస్పి రఘు చందర్, రాములు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్, వేణు, సైదులు, ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్,ఆరిఫ్ అలీ ఖాన్,కరుణాకర్, శ్రీధర్ , సిబ్బంది పాల్గొన్నారు.

# నిరుపేద ప్రజలకు సహాయం అందిస్తున్న కేంద్ర ప్రభుత్వం

## - బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి

**సూర్య-గోదావరిఖని**

ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన పథకం కింద ఆహార ధాన్యాలు, నగదు బదిలీలు, ఇతర సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రజలకు సహాయం అందించడం జరుగుతుందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి అన్నారు. ఈ మేరకు మంగళవారం భారతీయ జనతా పార్టీ జనగామ మండలం ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు మచ్చ విశ్వాస్ ఆధ్వర్యంలో పట్టణంలోని 28 డివిజన్ లో 11 సంవత్సరాల మోడీ పాలనపై వికసిత్ భారత్, రచ్చబండ అమ్మ పేరుతో మొక్క నాటే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11 సంవత్సరాలుగా దేశంలో రూ.11 కోట్లకు పైగా గరీబ్ కళ్యాణ్ యోజన పథకం ద్వారా ఉచిత రేషన్ ను పంపిణీ చేస్తున్న ఘనత మోడీది అని, రామగుండంలో ఆర్ఎఫ్ సిఎల్ ప్రారంభించి తెలంగాణ లో ఎరువుల



కొరత తీర్చారని అన్నారు. నారి శక్తితో 33 శాతం మహిళలకు రిజర్వేషన్ కల్పించిందని, మధ్య తరగతి కుటుంబాలకు 12.75 లక్షల వరకు ఆదాయాపన్ను మినహాయించిందని, ముద్రయోజనతో చిరు వ్యాపారులకు చేయూత అందించడం జరుగుతుందని తెలిపారు. భారత్ ను ప్రపంచంలో అగ్రగామి దేశంగా చేయడమే లక్ష్యంగా సైనిక సామర్థ్యాలను ప్రధాని మోడీ పెంచడం జరిగిందని అన్నారు. దేశ అంతర్గత రోడ్ల నిర్మాణం ద్వారా ఆర్థిక వృద్ధి జరగాలని జాతీయ రహదారుల నిర్మాణం చేయడం జరిగిందని ఇలా అనేక కార్యక్రమాలు చేస్తూ దేశా హితం కోసం పని చేస్తున్న ఏకైక వ్యక్తి నరేంద్ర మోడీ ని ఆదర్శంగా తీసుకొని ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. జనగామ జిల్లా అధ్యక్షులు గుండబోయిన భూమయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ రామగుండం నియోజకవర్గం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి, వికసిత్ భారత్ జిల్లా కో-కన్వీనర్ మహేష్, ముస్కుల భాస్కర్ రెడ్డి, మండలాల అధ్యక్షులు ఐత పవన్ కుమార్, అపర్ణ, సిలివేరి అంజి, కళ్లేపల్లి శ్రీనివాస్, మాదారబోయిన రాకేష్, ఆకాష్ గౌడ్, పల్లె రాజయ్య, పల్లె లింగయ్య, మేకల శ్రీనివాస్, కళ్లేపల్లి తిరుపతి, మరియా, సుశీల, సుమిత్ర, కిష్టమ్మా, స్వాతి, సుజాత, నవీన్, రఘు, దిక్షిత్, తరుణ్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# కొలనూర్‌లో అమ్మ పేరుతో ఒక మొక్క కార్యక్రమం

**సూర్య ఓదెల**

ఓదెల మండలం కొలనూరు గ్రామంలో బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి ఆధ్వర్యంలో కొలనూర్ గ్రామంలో అమ్మ పేరుతో ఒక మొక్క కార్యక్రమాన్ని రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు నిర్వహించారు. గ్రామంలో దేవాలయ, ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం విలేకరుల సమావేశంలో నిర్వహించారు.కాంగ్రెస్ మోసపూరిత ప్రభుత్వం, బిజెపి జిల్లా అధ్యక్షుడు సంజీవరెడ్డి ప్రజా ప్రభుత్వం పేరిట ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై జిల్లా అధ్యక్షుడు సంజీవరెడ్డి ధ్వజమెత్తారు. రుణమాఫీ అంశాన్ని ప్రస్తావిస్తూ



రుణమాఫీ చేసామని అబద్ధాలు చెబుతూ ఫ్లెక్సీలు పెట్టుకొని ప్రచారం చేసుకోవడం స్థానిక శాసనసభ్యుడికి కాంగ్రెస్ పార్టీ నాయకులకు మాత్రమే చెల్లిందని ఆయన అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు కాంగ్రెస్ కార్యకర్తలకు అనర్హులకుకు ఇస్తున్నట్టు, అర్హులకు మొండి చేయ చూపిస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఇందిరమ్మ లబ్ధిదారుల నుంచి 50 వేలు, లక్ష వసూలు చేస్తున్నట్లు ఆయన ఆరోపించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అధిక సంఖ్యలో ఎంపీటీసీ, జడ్పిటిసి స్థానాలను కైవసం చేసుకుని ,పార్టీని భవిష్యత్తులో తెలంగాణలో అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి బిజెపి కార్యకర్త సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో బీజేవైఎం పెద్దపల్లి జిల్లా కార్యదర్శి పుల్లూరు పృథ్వీరాజ్, సుల్తానాబాద్ మండల అధ్యక్షులు శ్రీనివాస్, సుల్తానాబాద్ పట్టణ అధ్యక్షులు నాగరాజు, ఎలిగేడు మాజీ మండల అధ్యక్షులు నారాయణస్వామి, సుల్తానాబాద్ మండల ప్రధాన కార్యదర్శి సంతోష్, జిల్లా ప్రధాన కార్యదర్శి చౌదరి మహేందర్, కొలనూరు మాజీ సర్పంచ్ కైరునిస తాజ్, పుల్ల సదయ్య ,అనిల్ రావు ,దాత రాకేష్, సత్యం, రెడ్డి శంకర్, బిక్షపతి, కొంగర అనిల్ పార్టీ కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన బాలుడి ఆచూకీ లభ్యం..

### - 24 గంటల్లో కేసును చేధించిన పోలీసులు

**సూర్య, ఎల్లారెడ్డిపేట**

కిషన్ దాస్ పేట ప్రైమరీ పాఠశాలలో 3 వ తరగతి చదువుతున్న బాలుడు తప్పిపో యిన ఘటనలో కేవలం 24 గంటల్లో కేసును ఛేదించి పోలీసులు బాలుడు ఆచూకీ కనుగొన్నారు. ఈ మేరకు మంగళవారం సిఐ శ్రీనివాస్ గౌడ్ బాలుడిని మీడియా ఎదుట ప్రవేశపెట్టి వివరాలు వెల్లడించారు. సిఐ తెలిపిన వివరాల ప్రకారం కిషన్ దాస్ పేటకు చెందిన తాజోద్దీన్ సోమవారం పాఠశాలకు వెళ్లి రాత్రి అయినా ఇంటికి తిరిగి రాకపోవడంతో తల్లిదండ్రులు బంధువులు, స్నేహితుల ఇండ్లలో వెతికినా ఆచూకీ దొరకలేదు. దీంతో పోలీసులను ఆశ్రయించారు. వెంటనే పోలీసులు సీసీ కెమెరాలో సాయంతో పాటు తమ వద్ద ఉన్న సాంకేతికత ఆధారంగా బాలుడి జాడ కోసం వెతికారు. కాగా బాలుడు నానమ్మ స్వగ్రామం సిద్దిపేటకు తీసుకెళ్లినట్లు గుర్తించిన పోలీసులు వారిని పిలిపించి విచారించగా బాలుడు తమవద్దే ఉన్నట్లు తెలిపారు. దీంతో బాలుడిని తీసుకుని వచ్చి సి డబ్ల్యు సెంటర్ కు తరలించినట్లు తెలిపారు. బాలుడి జాడ కనుగొనడంలో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్ఐ రమాకాంత్, ట్రైనీ ఎస్సై లక్ష్మణ్, కానిస్టేబుళ్లు బాబాయ్, విహార్‌లను సిఐ అభినందించారు.



## పి.జి.టికి దరఖాస్తు చేసుకోండి

**సూర్య - కథలాపూర్**

అమ్మ ఆదర్శ పాఠశాలలో పి.జి.టి ఇంగ్లీషు ఉపాధ్యాయ పోస్ట్ కు దరఖాస్తు చేసుకోవాలని మంగళవారం ప్రిన్సిపాల్ అనిత ఒక ప్రకటనలో తెలిపారు. పిజి బిఈడి కలిగి టేట్‌లో క్వాలిఫై అయిన అభ్యర్థులు ఈ నెల 25 లోపు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.

## పెంచిన స్టూడెంట్ పాస్ ధరలు తక్షణమే తగ్గించాలి

### - కోరుట్ల ఎమ్మెల్యే డా.సంజయ్

**సూర్య కోరుట్ల ప్రతినిధి**

కోరుట్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆర్టీసీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ విద్యార్థులు స్కూల్, కాలేజ్‌కి సమయానికి వెళ్లేలా అధికారులు వారికీ బస్ సౌకర్యం కల్పించాలని, పక్క ప్రణాళికతో ఉండి విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా చూడాలని కోరారు.నియోజకవర్గంలోని పలు గ్రామాల్లోకి బస్సులు కావాలని, మరిన్ని రిక్వెస్ట్ స్టాప్‌లు కావాలని అధికారులను కోరారు.పెంచిన స్టూడెంట్ పాస్ ధరలు తక్షణమే తగ్గించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ సమావేశంలో ఆర్.ఏం రాజు, డివిఏం భూపతి రెడ్డి, కోరుట్ల డీఎం, ఆర్టీసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ షాక్‌తో గేదె మృత్యువాత

**సూర్య, ఇల్లంతకుంట**

మండలంలోని వెల్జిపూర్ గ్రామానికి చెందిన చుక్క కనకయ్య అనే రైతుది విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృత్యువాత పడింది. మంగళవారం రైతు వ్యవసాయ పొలంలో మెసేందుకు కట్టి వేశాడు. అటుగా వెళ్లిన గేదె విద్యుత్ స్థంభంపై నుండీ తెగిపడిన తీగకు విద్యుత్ సరఫరా ఉండడం తో మృతి చెందింది. ధీంతో ఒక రూ.లక్ష వరకు నష్టం జరిగిందని విలపిస్తూ తెలిపాడు. సంబంధిత శాఖ అధికారులు నష్ట పరిహారం ఇచ్చి ఆదుకోవాలని రైతులు కోరారు.



## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**సూర్య ఓదెల**

ఓదెల మండలం హరిపురం గ్రామంలో ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతు సంక్షేమానికి లక్ష కోట్ల నిధుల విడుదలపై కాంగ్రెస్ నాయకులు పెద్దపల్లి మార్కెట్ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటోకి పాలాభిషేకం చేశారు. ప్రజా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన రైతులు కాంగ్రెస్ నాయకులు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలోనే రైతు సంక్షేమానికి లక్ష కోట్ల నిధులు విడుదలపై సీఎం రేవంత్ రెడ్డి రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని రైతులను రాజును చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు కనుకంటే మొండయ్య, అత్తేపల్లి రాజు, మల్కల కరుణాకర్ రెడ్డి, లింగమూర్తి, అమ్ముల శంకర్, ఆసరీ కుమార్, గుండేటి రాహుల్, రాజయ్య, శ్రీనివాస్, రమేష్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసాపై ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్

**సూర్య,సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం రత్నాపూర్, ఆదివారంపేట, సుందిళ్ల రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేరుగా రైతు భరోసా (వ్యవసాయ పెట్టుబడి సహాయం) పథకం లబ్దిదారులతో(రైతులతో) నేరుగా మాట్లాడారు. వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి మాట్లాడుతూ 9 రోజుల్లో రూ.9 వేల కోట్లు రైతులకు వారి ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) వేణు, తహసీల్దార్ పి.సుమన్, మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్, ఏఈఓలు అరవింద్, నవీన్, మౌనిక, నాయకులు, రైతులు పాల్గొన్నారు.



## ఎస్. బి. ఐ బ్యాంకులో బ్లడ్ డొనేషన్

**సూర్య యైటింక్లైన్ కాలనీ**

8వ కాలనీ ఎస్.బి.ఐ బ్యాంకులో బ్లడ్ డొనేషన్ కార్యక్రమము జరిగినది.ముఖ్య అతిథిగా రీజినల్ ఆర్ఎం రవీంద్ర సింగ్,బ్యాంక్ మేనేజర్ సంజయ్ కుమార్,డిప్యూటీ మేనేజరు భాస్కర్ రాములు,దీపక్, దినేష్ కుమార్, శ్రీకాంత్, మణికంఠ, శ్రీనివాస్, దుర్గారావు, ప్రసన్న, మమత, విశాల్, శ్రీకాంత్, ఎస్బిఐ జల్లారం బ్రాంచ్ శాఖ స్టాఫ్ బ్లడ్ డొనేషన్ చేశారు. రక్త దానం గొప్ప దానం రక్తదానం చేయండి, ప్రాణాలను నిలపండి.




## కాంగ్రెస్ నాయకులు రైతు భరోసా సంబరాలు

**సూర్య ఇల్లంతకుంట**

రైతు భరోసాతో రైతుల ఖాతాల్లోకి ప్రభుత్వం డబ్బులు జమ చేస్తున్న సందర్భంగా మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోమటిరెడ్డి బాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు కలిసి సిఎం రేవంత్ రెడ్డి, మానకొండూరు ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణల చిత్ర పటాలకు క్షీరాభిషేక కార్యక్రమం నిర్వహించి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా కోమటిరెడ్డి బాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఆకలి తీర్చే అన్నదాతలకు,ఆర్థిక ధైర్యంఇచ్చే ప్రజాపాలన దేశ చరిత్రలోనే మొట్టమొదటి రేవంత్ రెడ్డిప్రభుత్వం అన్నారు. కేవలం 9 రోజుల్లోనే రూ. 9,000 కోట్లు రైతు భరోసా డబ్బులు రైతులకు అందజేసిందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్, మాజీ ఎంపీపీలు ఉట్కూరి రమణారెడ్డి, గుడిసె ఐలయ్య యాదవ్,రాష్ట్ర నాయకులు పాశం రాజేందర్ రెడ్డి,నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుల వెంకటి,మాజీ ప్యాక్స్ చైర్మన్ ఐ రెడ్డి మహేందర్ రెడ్డి, జిల్లా నాయకులు చందు, ఒగ్గు రమేష్, ఎలుక రామస్వామి, మామిడి నరేష్, మామిడి రాజు, మహిళా నాయకులు పుష్పలత, డైరెక్టర్లు, గ్రామ శాఖల అధ్యక్షులు, మహిళలు, కార్యకర్తలు, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ బెజ్జంకి శ్రీను తదితరులు పాల్గొన్నారు.




# నియోజక వర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తా

**- జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**

సూర్య,రాయికల్

జగిత్యాల నియోజకవర్గం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు.రాయికల్ గుడేటి రెడ్డి సంఘ ఆవరణలో రాయికల్ పట్టణ,మండలానికి చెందిన 67 మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 19 లక్షల 60 వేలు,71 మంది ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మీ పథకం ద్వారా మంజూరైన రూ.71 లక్షల విలువగల చెక్కులను శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాయికల్ పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని,పట్టణానికి 15కోట్ల నిధులు మంజూరు అయ్యాయని,రాయికల్ పట్టణ ప్రజల పక్షాన సీఎంకు ధన్యవాదాలు తెలుపుతున్న



మన్నారు.ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత పాత బకాయిలు 3కోట్ల రూపాయలు మంజూరు చేశామని, నూతనంగా 3కోట్ల నిధులతో పనులు జరుగుతున్నాయన్నారు.15కోట్ల నిధులకు పట్టణ ంలో పనులకు అంచనాలు రూపొందిచాలని అధికారులకు సూచించారు.రాయికల్ మండ లానికి ఒక్కో గ్రామానికి దాదాపు 20 లక్షలకు పైగా నిధులు మంజూరు చేయటం జరిగిందని, రైతు భరోసాతో పేద,సన్నకారు రైతుల ఖాతాల లో డబ్బులు జమ అయ్యాయి అన్నారు.సన్న బియ్యం పంపిణీతో నిజమైన ఆహార భద్రత కల్పించబడిందని, నూతన రేషన్ కార్డుల మంజూ రు తో పేదల కళ్లలో ఆనందం వెల్లివిరుస్తుంది అన్నారు.ఉచిత కరెంట్ తో పేదలకు ఆర్థిక భారం తగ్గింది అని ఆయన అన్నారు.ఈ కార్య క్రమంలో తహసిల్దార్ నాగార్జున,ఎంపిడిఓ చిరం జీవి,మాజీ మున్సిపల్ ఛైర్మన్ మోర హనుమం డ్లు,పాక్స్ ఛైర్మన్ ఏనుగు మల్లారెడ్డి,సీనియర్ నాయకులు గన్నె రాజిరెడ్డి, రవీందర్ రావు,పడిగేల రవీందర్ రెడ్డి,కోల శ్రీనివాస్,అనుపురం శ్రీనివాస్,శ్రీనివాస్ గౌడ్, తిరుపతి గౌడ్,మాజీ కౌన్సిలర్లు, సర్పంచ్లు, ఎంపీటీసీలు,వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు, అధికారులు, మహిళలు పాల్గొన్నారు.

## పేదలకు తక్షణం పొజిషన్ సర్టిఫికెట్లు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలి


**- సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు జి. తిరుపతి నాయక్**

సూర్య కోరుట్ల రూరల్

పట్టణంలోని ఇండ్లు లేని పేదలకు నక్కలగుట్టలో గుడిసెలు వేసుకున్న ముప్పై మంది పేదలకు తక్షణం పొజిషన్ సర్టిఫికెట్లు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి ఇంటి నిర్మాణం చేసి ఇవ్వాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు జి. తిరుపతి నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగవారం రోజున కోరుట్ల పట్టణంలోని నక్కల గుట్ట,గంగంపేట లో ఇండ్లు లేని పేదలు ఒకే ఇంట్లో ఉన్న రెండు మూడు కుటుంబాలకు సంబంధించిన వారందరూ గుడిసెలు వేసుకుంటున్న వారికి మద్దతుగా సీపీఎం కోరుట్ల పట్టణం కమిటీ ఆధ్వర్యంలో జి. తిరుపతి నాయక్ జిల్లా, పట్టణ నాయకత్వంతో కలిసి గుడిస కేంద్రాన్ని సందర్శించి నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కోరుట్ల పట్టణం లోని ఇల్లు ఇళ్ల స్థలాలు లేక అనేక సంవత్సరాల ఒక్కరికి కూడా సెంటు భూమి ఇళ్ల స్థలాల కోసం పంపిణీ చేయలేదని విమర్శించారు. అనేక హామీలతో అధికారంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా పేదలందరికీ పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కనీసం మానవుడు జీవించడానికి గాలి, నీరు, కూడు, గుడ్డతో పాటు నిలువ నీడ కోసం ఇంటి స్థలము అవసరమని అన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చి డెబ్బై ఎనిమిది సంవత్సరాలు గడుస్తున్న లక్షలాది మంది పేదలకు ఇంకా నిలువ నీడ లేకపోవడం చాలా ధారణమని ఆవేదన చేపారు. కార్పొరేట్ శక్తులకు పెద్ద పెద్ద బడా పెట్టుబడిదారులకు వందలాది ఎకరాలలో భవనాలు ఉంటున్నాయని పేదోడికి మాత్రం పూరి గుడిసె కూడా లేదని మరియు భూమి వున్న గుడిసెలోని వర్షం వచ్చినా అందులోనే నివసిస్తున్నారు అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త పట్టణంలోని నక్కలగుట్ట గుడిసెలు వేసుకుని నివసిస్తున్న ప్రతి ఒక్కరికి పట్టా సర్టిఫికెట్లు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్ల నిర్మించాలని అన్నారు, గత 2007 సంవత్సరంలో ఇంద్రమ్మ ఇల్లు పేరు మీద భూమి, పాటు పట్టల హక్కు పత్రం ఇవ్వడం జరిగింది, గత సంవత్సరంలో విపరీతంగా వర్షము రావడం వలన వారందరికీ వర్షంలో పట్టాలు పోవడం జరిగింది.. ఇవ్వడానికి స్థానిక శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్ , స్థానిక అధికారులు చొరవ చూపాలని కోరారు. గుడిసె వాసులతో పాటు మద్దతు దారులు కూడా పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం కోరుట్ల పట్టణం కార్యదర్శి యెల్ల పొచన్న, సీపీఎం జిల్లా నాయకుడు కుంచం శంకర్, గోపి ,పాల్గొన్నారు.

## శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవాలయంలో మాస శివరాత్రి వేడుకలు

సూర్య,రాయికల్



రాయికల్ మండలం లోని అల్లీపూర్ గ్రామ శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవాలయం లో మాస శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహి ంచారు.ఈ సందర్భంగా ఆలయ ంలో రుద్రాభిషేకం పూజా,భజన కార్యక్రమాలు నిర్వహి ంచారు.ఈ కార్యక్ర ములో రాయికల్ మండలం తహసీల్దార్ నాగార్జున ఫాల్గొని మహాదేవునికి పంచామృతము లతో అభిషేకము చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ భగవత్ కార్యక్రమంలో ఫాల్గోనూ వారు అందరూ భగవత్ బంధు వులు అని, అల్లీ పూర్ గ్రామములో ప్రజలు అందరు భగవత్ బంధువుల ని,శివతత్వం భోద పడుట వలన మానవుడు చెడు లక్షణం తొలగి,మంచి వైపు ప్రయాణం చేయుటకు ఆస్కారం యున్నది అని, శివరాత్రి రుద్రాభిషేక ం పూజా చేయ డం గొప్పవరం అన్నారు. ఇట్టి సందర్భముగా తహసీల్దార్ ను దేవాలయం చైర్మన్ నామని శేఖర్,పాక్స్ చైర్మన్ యాదవనేని రాజలింగ ంలు సన్మానిం చారు.అలాగే ఉప్పుమడుగు మాజీ సర్పంచ్ సాగి వినోద్ రావుని హనుమాన్ భజన మండలి బృందం ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో దేవాల య ప్రధాన అర్చకులు అంగడి మఠం భువనేశ్వర్, గురులింగు మఠం, వినయ్, విక్రమ్, సాయి, హనుమాన్ భజనమండలి అధ్యక్షులు చిట్యాల భూమ య్య, ప్రధాన కార్యదర్శి, నామని లక్ష్మీ నర్సయ్య, మిట్టపల్లి ధామ్,వేముల వెంకటయ్య, అనుమల్ల మల్లేశం, ఎంబారి మల్లేశం,నారాయణ,పొలాస ప్రభాకర్,అశోక్, ఎండపల్లి శేఖర్,సాగి వేణురావు,ముత్తయ్య, తదితరులు ఫాల్గొన్నారు.

## తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా శేర్ నర్సారెడ్డి

సూర్య జగిత్యాల ప్రతినిధి




తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపా ధ్యక్షుడిగా జగిత్యాల జిల్లాకు చెందిన న్యాయ వాది శేర్ నర్సారెడ్డి ఎంపి కయ్యారనీ, ఈమేరకు నియామక ఉత్తర్వులను జారీ చేసినట్లు తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొండ దేవయ్య పటేల్ ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ లో ఆదివారం సోమాజిగూడలోని ప్రెస్ క్లబ్ లో తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ద్వితీయ మహాసభ సమావేశాన్ని నిర్వహించామనీ, రాష్ట్రం లోని 33 జిల్లాల నుంచి రాష్ట్ర, జిల్లా, మండల ప్రతినిధులు పాల్గొని నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు , ఈమేరకు రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా శేర్ నర్సారెడ్డి ఏకగ్రీవంగా ఎంపికయ్యారని తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొండ దేవయ్య తెలిపారు. గతంలో జగిత్యాల జిల్లా మున్నూరు కాపు యువజన విభాగం జిల్లా అధ్యక్షుడిగా శేర్ నర్సారెడ్డి బాధ్యతలను నిర్వహించి మున్నూ రు కాపు సంఘం పటిష్టతకు కృషి చేశా రు. ఈసందర్భంగా తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షు డు శేర్ నర్సారెడ్డి మాట్లాడుతూ తన ఎంపికకు సహకరించిన తెలంగాణ మున్నూరు కాపు సంఘం పటేల్స్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొండ దేవయ్య పటేల్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బాదినేని రాజేందర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జల్లేపల్లి వెంకటేశ్వర్లు, గ్రేటర్ హైదరాబాద్ మున్నూరు కాపు సంఘం నగర అధ్యక్షుడు ఆర్.వి. మహేందర్ లకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మున్నూరు కాపులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొండ దేవయ్య పటేల్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బాదినేని రాజేందర్ ల ఆధ్వర్యంలో మున్నూరు కాపు సంఘ పటిష్టతకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**- జగిత్యాల టౌన్ సీఐ కరుణాకర్**

జగిత్యాల ప్రతినిధి



యువతతో పాటు ప్రజలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని జగిత్యాల టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కర్ణాకర్ అన్నారు.ఈనెల 20 నుండి 26 వరకు జగిత్యాల జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా అవగాహన వారోత్సవాల్లో భాగంగా ఓల్డ్ హై స్కూల్ నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సిఐ పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఐ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ గంజాయి, సిగరెట్లు, ఆల్కహాల్ వంటి మత్తు పదార్థాలకు అలవాటు కాకూడదని సూచించారు.గంజాయి నిలువలను గుర్తించినచో 112 కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయండని తెలిపారు. మత్తు పదార్థాలకు తల్లిదండ్రులు అలవాటు పడితే వారిని విద్యార్థులు మాన్పించాలని, మత్తు పదార్థాల ద్వారా మెదడు, నరాల వ్యవస్థ దెబ్బతింటుందని దానిద్వారా మన ఆరోగ్యం పాడవుతుందన్నారు.ఈ సందర్భంగా సీఐ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్,పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు సూర్య ప్రకాష్, పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా శాఖ అధ్యక్షులు బోయిని పెల్లి ఆనంద్ రావు, ఉపాధ్యాయులు శ్రీనివాస్, సురేందర్, సంజీవయ్య, మల్లికార్జున్, విద్యా దేవి, అరుణ, రజిని,సావిత్రి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన స్టూడెంట్ పాస్ ధరలు తక్షణమే తగ్గించాలి

**- కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్**

సూర్య కోరుట్ల రూరల్



ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆర్టీసీ అధికారులతో సమీక్ష సమా వేశం నిర్వహించిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్, విద్యార్థులు స్కూల్, కాలేజ్ కి సమయానికి వెళ్లేలా అధికారులు వారికీ బస్ సౌకర్యం కల్పించాలని, పక్క ప్రణాళికతో ఉండి విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బం దులు లేకుండ చూడాలని కోరారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల్లోకి బస్సులు నడపాలని ప్రజల విజ్ఞప్తులు చేస్తున్నారని ఐలాపూర్ మల్లాపూర్ రహదారి లో ఒకప్పుడు బసవకార్యాలు అధికంగా ఉండేవని అలాంటిది ఇ ప్పుడు ఆ రూట్ మ బస్సు సౌకర్యము కనుమయిందని మల్లాపూర్ వరకు కృట్ల నుండి సెటిల్ బస్సులు నడపాలని హైదరాబాద్ మల్లాపూర్ బస్సు నడపాలని విజ్ఞప్తులు ఉన్నాయని అధికారులకు ఎమ్మెల్యే విన్నవిం చారు. పట్టణ గ్రామాల పరిధిలో పెరుగుతున్న కొద్దీ బస్సు స్టాపు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అలాంటి చోటరిక్వెస్ట్ స్టాప్ లు కావాలని అధికారులను కోరారు.పెంచిన స్టూడెంట్ పాస్ ధరలు తక్షణమే తగ్గించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ సమావేశంలో ఆర్.ఏం రాజు, డివిఏం భూపతి రెడ్డి , కోరుట్ల డీఎం మరియు ఆర్టీసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు విద్య సామగ్రి పంపిణీ



సూర్య,రాయికల్

ఆశ్రి సొసైటీ వ్యవస్థాపకులు,అధ్యక్షులు పూర్ణకిషోర్ కుమార్తె పూర్విక రామ్ మొదటి పుట్టినరోజు సందర్భంగా స్ఫూర్తిదాయకమైన సేవా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకుని మండలంలోని భూపతి పూర్ ప్రాథమిక పాఠశాలలో సుమారు 35,000 వేల రూపాయ లతో 782 నోట్‌బుక్స్400 పెన్సిల్స్,100 పెన్లు,200 సార్ప్నర్స్, 200 ఎరేసర్లు పంపిణి చేశారు.ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు మాట్లాడుతూ గత సంవత్సరం కూడా ఇదే విధంగా సేవా కార్యక్రమం నిర్వహించామని,పుట్టిన రోజు అంటే కేవలం కుటుంబ వేడుక కాదని,అది సమాజానికి వెలుగు పంచే సేవా సందర్భంగా నిర్వహించుకొని ఇలాంటి మంచి కార్యక్ర మాలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంది రెడ్డి తిరుపతి రెడ్డి,పం చిరి విజయ్, మోతె అంజయ్య,చంద్రశేఖర్, వెంకటేష్, రోహిత్,పాఠశాల ప్రధాన ఉపాద్యాయులు మారుతి,విద్యార్థిని, విద్యార్థులు ఉన్నారు.

# రైతాంగానికి అండగా నాడు వైఎస్.. నేడు రేవంత్ రెడ్డి

## - రైతు భరోసా విడుదల పట్ల కాంగ్రెస్ నాయకులు హర్షం

**సూర్య, రాయికల్**



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి,నేడు తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు సంక్షేమంలో రాజీ లేకుండా రైతంగానికి అండగా ఉన్నారని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి అన్నారు. మంగళవారం రాయికల్ పట్టణంలోని శివాజీ విగ్రహం వద్ద సకాలంలో రైతు భరోసా విడుదలపై హర్షం వ్యక్తం చేస్తూ రైతులు, కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎస్సీ ఎస్టీ మైనార్టీ కార్పొరేషన్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మాజీ మంత్రి జీవన్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం, టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేసి విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సవాల మధ్య కూడా రైతు సంక్షేమంలో రాజీ లేకుండా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు.గత ఏడు రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా 67.01 లక్షల మంది రైతులకు రూ.8,284.66 కోట్లు నిధులు ఆయా రైతు ఖాతాల్లో జమ అయ్యాయన్నారు. సన్న వడ్లకు 500 బోనస్, రుణమాఫీ,ఉచిత విద్యుత్తు,మార్క్ ఫెడ్ ద్వారా పంట సేకరణ వంటి చర్యలతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రాజ్యాన్ని నిర్మిస్తుందని పేర్కొన్నారు. రైతు సంక్షేమం కోసం లక్ష కోట్లకు పైగా ఖర్చు చేసిన ప్రతిపక్షాలు దురుద్దేశంతో విమర్శలు చేయడం వారి అవివేకానికి నిదర్శనం అన్నా రు. ఈ కార్యక్రమంలో మండల రైతులు,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్,మండల ప్రధాన కార్యదర్శి మహేందర్ గౌడ్,జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి షాకీర్, హనుమాన్ ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్, నాయకులు ఎద్దండి భూమారెడ్డి,తంగేళ్ల రమేష్,కొయ్యేడి మహిపాల్ రెడ్డి,బాపురపు నర్సయ్య,బత్తిని భూమయ్య, కోడిపెల్లి ఆంజనేయులు,సింగని రమేష్,రాము,పరాచ శంకర్, కడకుంట్ల నరేష్, మండ రమేష్, రాకేష్ నాయక్, తలారి రాజేష్, మురళి, భూమా గౌడ్, రాజారెడ్డి, కిరణ్, సాగర్, రాజేష్, సంతోష్, రాజేందర్, రవీందర్, శేఖర్, నాగరాజు, శ్రీనివాస్, కిరణ్, సుదీర్ తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబ సభ్యులకు 10 లక్షల బీమా చెక్కును పంపిణీ చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య మల్యాల**



మండల కేంద్రానికి చెందిన ఎస్ హెచ్ జి సభ్యురాలు అగంతపు రాజకుమారి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా 10 లక్షల ప్రమాద బీమా చెక్కును మంగళవారం మండల కేంద్రంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చేతుల మీదగా కుటుంబ సభ్యులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ ఎంపీడీవో స్వాతి, ఏపిఎం రాజయ్య, కాంగ్రెస్ నాయకులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, దొంగ ఆనంద రెడ్డి, ముత్యాల రాంలింగారెడ్డి, శనిగారపు తిరుపతి, నేరెళ్ల సతీష్ రెడ్డి, మ్యాక లక్ష్మణ్, ముత్యాల నరసింహారెడ్డి, దూడం రామాంజనేయులు, కటకం వినయ్, నక్క అనిల్, మరాటి గంగారెడ్డి, కొండబత్తిని అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రగతి పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమం

**సూర్య,రాయికల్**



మాదకద్రవ్యాల నివారణ అవగాహన వారోత్సవాలలో భాగంగా,జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు రాయికల్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ప్రగతి పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు.పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ భాద్యతగా మెలగాలని ఈ సందర్భంగా రాయికల్ ఎస్సై సుధీర్ రావు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రగతి పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్ పాల్గొని, విద్యార్థులకు మొక్కల విలువను వివరించారు."ఇవే మన భవిష్యత్తుకు ఆధారస్తంభాలు. ప్రతి విద్యార్థి తాను నాటి మొక్కను సంరక్షించాలని ప్రతిజ్ఞ తీసుకోవాలి," అని ఆయన అన్నారు.ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు, పోలీస్ అధికారులు,విద్యార్థులు పాల్గొని మొక్కలు నాటి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ప్రిన్సిపాల్ బాలె శేఖర్, పోలీస్ శాఖకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ మనోజ్, ప్రగతి హై స్కూల్ అకాడమిక్ డైరెక్టర్ బాలె నిఖిల్ కుమార్, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజలు, విద్యార్థుల భాగస్వామ్యంతోనే డ్రగ్స్ నిర్మూలన

- ధర్మపురి సీఐ రాం నరసింహారెడ్డి
- విద్యార్థులకు, ప్రజలకు మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం

**సూర్య ధర్మపురి**



ప్రజలు, విద్యార్థులు పోలీసులతో భాగస్వాములైతేనే డ్రగ్స్‌ను నిర్మూలించవచ్చునని ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ రామ్ నర్సింహారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని ఆరేపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులతో కలసి ఆరెపల్లి గ్రామంలో ఆయన చెట్లను నాటారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రజలు, విద్యార్థులు కలసి పని చేయాలని ఆయన కోరారు. మాదక ద్రవ్యాల వ్యతిరేక వారోత్సవాలలో భాగంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలను వివరించారు. ప్రతి ఒక్కరూ మాదక ద్రవ్యాల జోలికి వెళ్లకుండా ఉండాలని సూచించారు. ముఖ్యంగా ప్రస్తుత సమాజం మాదకద్రవ్యాల బారినపడి ముఖ్యంగా యువత తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని మాదక ద్రవ్యాల వల్ల కుటుంబాలు రోడ్డున పడిన సందర్భాలు ఎన్నో ఉన్నాయన్నారు. మాదక ద్రవ్యాలకు సంబంధించిన ఎలాంటి సమాచారం ఉన్న విద్యార్థులు డయల్ 100 కు ఫోన్ చేసి సమాచారాన్ని అందించాలని తెలిపారు. విద్యార్థులందరూ డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ఫోటో పాయింట్ వద్ద ఫోటోలు దిగి క్యూఆర్ కోడ్‌తో యాంటీ డ్రగ్ సోల్జర్ సర్టిఫికెట్ ను పొంది దానికి అనుగుణంగా ప్రవర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి ఎస్సై ఉదయ్ కుమార్, మండల వెటర్నరీ డాక్టర్ వేణు గోపాల్, పోలీస్ సిబ్బంది, పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# రైస్ మిల్ పై స్టేట్ సివిల్ సప్లై విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారుల దాడులు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల రూరల్ మండలం రఘు రాముల కోట శివార్లలోని ఓ రైస్ మిల్ పై హైదరాబాద్ సివిల్ సప్లై విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు మంగళవారం తెల్లవారుజామున దాడులు నిర్వహించారు. అక్రమం గా పిడిఎస్ రైస్‌ను కొనుగోలు చేసి రీసైక్లింగ్ చేస్తున్నారన్న సమాచారం మేరకు రైస్ మిల్‌పై హైదరాబాద్ సివిల్ సప్లై విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ కమిషనర్ డీఎస్ చౌహాన్ ఆదేశాల మేరకు టీం సభ్యులు ఎస్పీ శశిధర్ రాజ్, ఓఎస్‌డి ప్రభాకర్, సిఐ వసంత్ కుమార్, సిబ్బందితో దాడి చేశారు. రైస్ మిల్లులో వందల క్వింటాళ్ళ రైస్ నిలువ ఉండగా ఈ రైస్ పీడీఎస్ రైస్ అయి ఉండవచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. జిల్లా పౌరాసరఫరాల శాఖ కార్యాలయం నుండి టెక్నికల్ టీంను రప్పించి బియ్యం నమూనా ను సేకరించారు. ఈ బియ్యం పిడి ఎస్ బియ్యంగా నిర్ధారణ అయితే రైస్ మిల్ సీజ్ చేయడంతో పాటు 6ఎ, చీటింగ్ కేసులు నమోదు చేస్తాం అని అధికారులు తెలిపారు.

# రైతును రాజును చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**సూర్య - కథలాపూర్**



రైతును రాజు చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ నాయకులు అన్నారు. మండల కేంద్రంలో మంగళ వారం రైతు భరోసా నిధుల విడుదల చేసిన సందర్భంగా కాంగ్రెస్ నాయకులు సంబరాలు నిర్వహించి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చిత్ర పటాలకు పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయల రైతు భరోసా నిధుల చేసి ఒక కోటి 49 లక్షల 39 వేల 111ఎకరాలకు రైతు భరోసా నిధుల ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వందేనని అన్నారు. గత ప్రభుత్వం కొండలకు,గుట్టలకు,రోడ్లకు వెంచర్లకు రైతు బంధు ఇచ్చి ప్రభుత్వాన్ని దీవాలా తీశారని ధ్వజమెత్తారు.ఈ ప్రజా పాలనలో వ్యవసాయ భూములకు ఎకరానికి రూ 12 వేల చొప్పున రైతులకు అందించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దని అన్నారు. ప్రజలు ప్రజా ప్రభుత్వంపై హర్షం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పూండ్ర నారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అజీమ్,చెదలు సత్య నారాయణ,బిసి సెల్ మండల అధ్యక్షుడు అల్లకొండ లింగం గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కాశవత్రి వంశీ, రాష్ట్ర ఫిషర్మెన్ కార్యదర్శి కల్లెడ గంగాధర్,జిల్ల కార్యవర్గ సభ్యుడు గోపిడి ధనుంజయ రెడ్డి, యూత్ నాయకుడు ఆకుల సంతోష్,జవ్వాజి చౌదరి, బజాజ్ మహేష్, కూన అశోక్, తలారి మోహన్,మొయినోద్దిన్ తదితరులు ఉన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో విద్యార్థులు ముందుండాలి

- నీలం రవి, సి.ఐ., మల్యాల

**సూర్య కొడిమ్యాల**



కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోలీస్ శాఖ సౌజన్యంతో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముందుగా ముఖ్య అతిథి విచ్చేసిన మల్యాల సిఐ నీలం రవి, స్థానిక ఎస్ఐ సౌడం సందీప్, విద్యార్థులు, అధ్యాపకులతో కలిసి యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ పోస్టరును ఆవిష్కరించారు. ముఖ్య అతిథి మల్యాల సీఐ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో విద్యార్థులు ముందుంటు తమ ఉజ్వల భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని సూచించారు. డ్రగ్స్ సమాచారాన్ని టోల్ ఫ్రీ నెంబర్ 1908 తెలిపాలని పేర్కొన్నారు.కొడిమ్యాల ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులు మద్యం, డ్రగ్స్ వంటి చెడు వ్యసనాలకు లోనుకావద్దన్నారు. తమ విలువైన సమయాన్ని చదువుపై, క్రీడలపై పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె. వేణు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ పి. తిరుపతి, కళాశాల యాంటీ డ్రగ్స్ కమిటీ సభ్యులు సిహెచ్. నర్సయ్య, బి. భాస్కర్, అధ్యాపకులు, విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.ఎస్.కే (ఖత్రి) సమాజ్ అధ్యక్ష కార్యదర్శులుగా దొండి నందలాల్,శికారి గోపి కృష్ణ ఏకగ్రీవ ఎన్నిక

**సూర్య కోరుట్ల ప్రతినిధి**



కోరుట్ల పట్టణ సోమ వంశ సహసర్జన క్షత్రియ సమాజ్ పట్టణ అధ్యక్షుడిగా దొండి నందనాల్, ప్రధాన కార్యదర్శిగా శికారి గోపి కృష్ణలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం ఎస్.ఎస్.కే భవన్‌లో ఎన్నికలు నిర్వహించారు.ఈ ఎన్నికలో అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి,కోశాధికారికి పోటిగా ఎవరులేనందున ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా ధోండి నందు లాల్, ప్రధన కార్యదర్శిగా శికారిగోపి కృష్ణ, కోశాధికారిగా జమామ్ జ్యోతి రాజేంద్ర ప్రసాద్,నూతనంగా ఎన్నికైన వారికి మాజీ అధ్యక్షుడు గంటేడి ప్రభాకర్,శికారి విజయ్,గంటేడి శ్రీనివాస్, జమాన్ జ్యోతి శ్రీనివాస్, బచ్చ వాల సంజీవ్, బాదం పురుషోత్తం,చావ్ల లక్ష్మి నారాయణ,బచ్చుల కిషాన్, గంగామోహన్‌లు అభినందనలు తెలిపారు.

# రైతుల ఖాతాలో నగదు జమ

**సూర్య కోరుట్ల రూరల్**

పైడిమడుగు, మొహంరావుపేట,ఐలాపూర్ రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తొమ్మిది రోజులలో తొమ్మిది వేల కోట్ల రూపాయలు రైతు భరోసా పథకం ద్వారా రైతుల కాతాలలో జమ చేయడంతో రైతులకు లబ్ధి చేకూరుదని ముఖ్యమంత్రి వీడి యో కాన్ఫరెన్స్ ద్వారా తెలిపారు. కోరుట్ల మండలంలో పదకొండు వేల ఎనిమిది వందల డెబ్బై ఐదు మంది రైతులకుగాను 13,44,19,386 రూపాయలు రైతుల బ్యాంకు ఖాతాలలో జమ చేయడం జరిగిందని,ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నాగమణి,వ్యవసాయ కమిటీ డైరెక్టర్ జాల రాజం,రైతులు కొంతం రాజం,పెరుమాండ్ల సత్యనారాయణ,ఎలాటి మహి పాల్ రెడ్డి,బోలె నర్సయ్య,తిరుమల గంగాధర్,నర్సయ్య,మద్రిపల్లి జనార్ధన్, ఆశిరెడ్డి రాజేశం,నెమిల్ల రామ్ మోహన్,దుంపల అశోక్,ఎండి అథిక్, సాయిదు గంగాధర్,తేలు రాజ్కుమార్,ఇంద్రల హరీష్,సహదేవ్, ఐకెపి సీసీ లావణ్య, ఏఈఓలు శ్రీహరి, ఫమీన, నరేష్ ఇతర రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా రైతు భరోసా సంబరాలు

## - మంత్రి శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో మంథని నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అగ్రశ్రేణిలో నిలుపుతాం

## - కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం

**సూర్య, ముత్తారం**

ఘనంగా రైతు భరోసా సంబరాలు. ముత్తారం మండల కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు, ముత్తారం మండలం మాజీ జెడ్పిటిసి చొప్పరి సదానందం ఆధ్వర్యంలో రైతు భరోసానిధులు తొమ్మిది రోజుల్లో పూర్తి చేసిన సందర్భంగా రైతు భరోసా పండుగ సంబరాలు బాణసంచా పేల్చి, స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆనాడు ఎన్నికల మేనిఫెస్టో చైర్మన్ గా ఉన్న మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఇచ్చిన ప్రతి ఎన్నికల హామీని నెరవేర్చే దిశగా అహర్నిశలు కృషి చేస్తున్నారని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రైతులకు పెద్దపీట వేస్తున్నారని, రాష్ట్రంలోనే అన్ని రంగాల్లో మంథని నియోజక



వర్గాన్ని అగ్రస్థానంలో నిలపాలన్న దృఢ నిశ్చయంతో మంత్రి శ్రీధర్ బాబు పనిచేస్తున్నారని అన్నారు. కానీ కొందరు ఉనికి కోసం పిచ్చి పట్టిన కోతిలా వ్యవహరిస్తూ మంత్రి చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక విమర్శిస్తున్నారని అలాంటి కబోధులకు అభివృద్ధి కనబడదని, అట్టివారిని పట్టించుకోనక్కర్లేదని ఇదివరకే మంథని ప్రజలు వారిని మరిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ అల్లాడి యాదగిరిరావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బక్కతట్ల వినీత్, ముత్తారం తాజా మాజీ సర్పంచ్ తూటి రజిత రఫీ, మాజీ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బియ్యని శివకుమార్, మాజీ ఎంపీటీసీ నెత్తెట్ల భారతలక్ష్మి%-% కొమురయ్య, దాసరి చంద్రమొగిలి, ఆకోజు అశోక్, గద్దం శశికుమార్, రాపెల్లి రాజయ్య, బియ్యని రాజబాబు, మదాసి రాజయ్య, కొంకటి మల్లయ్య, చిందం సదానందం, అనుము గోపి, కశివొజ్జుల చారి, నర్ర మల్లయ్య, కల్వచెర్ల రాజు, అనుము ప్రశాంత్, నెత్తెట్ల కిరణ్, లక్కం రాజు, సతీష్, గ్రామ శాఖ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సిఎం రేవంత్ రెడ్డి, మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం

### - రైతు భరోసా సంబరాలు

**సూర్య, వీణవంక**



రాష్ట్రవ్యాప్తంగా తొమ్మిది రోజుల్లో 9వేల కోట్ల రూపాయలు రైతు భరోసా నిధులు విడుదల చేసిన సందర్భంగా వీణవంక మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సిఎం రేవంత్ రెడ్డి, మంత్రుల చిత్ర పటాలకు పాలాభిషేకం చేసి బాణసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎక్కటి రఘుపాల్ రెడ్డి, ఎండి. సాహెబ్ హుస్సేన్, కర్ర భగవాన్ రెడ్డి, గంగాడి తిరుపతి రెడ్డి లు మాట్లాడుతూ.... ఇప్పటి వరకు ఒక కోటి 49 లక్షల 39వేల 111 ఎకరాలకు రైతు భరోసా అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రివర్గ సభ్యులందరికి ధన్యవాదాలు తెలుపుతూ సంబరాలు నిర్వహించామని అన్నారు. గతంలో ఎకరాకు పదివేల రూపాయలు ఇవ్వగా ఇప్పుడు మన ప్రభుత్వం ఎకరాకు 12,000 చొప్పున అన్ని వ్యవసాయ భూములకు అందించడం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు అందియడం జరుగుతుందని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి స్థానిక ఎన్నికలలో అత్యధిక విజయాలు అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కర్ర భగవాన్ రెడ్డి, గంగాడి రాజిరెడ్డి, గంగాడి తిరుపతి రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు మాదాసు సునీల్, నల్లగొని సతీష్, శ్రీపతి రెడ్డి, ధర్మకర్త జున్నుతుల మధుకర్ రెడ్డి, ఒరెం శ్రీనివాస్, కర్ర తిరుపతి రెడ్డి, గెల్లు శ్రీనివాస్ యాదవ్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చింతల హరీష్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, శ్రీపాల్ రెడ్డి, జగన్ రెడ్డి, ఉయ్యాల నాగరాజ్, బండి మహేష్, ఏలే మధుసూదన్, లక్ష్మణ్, కొమురయ్య, లక్ష్మి నారాయణ, సంపత్ రెడ్డి, ముసిపట్ల శశిధర్, రైతులు భారీగా పాల్గొన్నారు.

## సెక్యూరిటీ సిబ్బంది క్రమశిక్షణ, సమయపాలన కలిగి ఉండాలి

### - ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షరీఫ్ మహమ్మద్

**సూర్య,సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో సెక్యూరిటీ సిబ్బంది క్రమశిక్షణ, సమయ పాలన కలిగి ఉండాలని ఆర్జీ-2 ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షరీఫ్ మహమ్మద్ అన్నారు. ఆర్జీ-2 డివిజన్ లోని ఎస్ అండ్ పిసి విభాగంలో ప్రైవేట్ సెక్యూరిటీ కాంట్రాక్టు పర్ఫెక్ట్ అల్లైడ్ సేఫ్టీ సెక్యూరిటీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ లో పనిచేసే సెక్యూరిటీ సిబ్బందికి ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షరీఫ్ మహ్మద్ మెడికల్ కార్డ్ లను అందజేశారు. ఈ సందర్భంగా సెక్యూరిటీ ఆఫీసర్ షరీఫ్ మహ్మద్ మాట్లాడుతూ సెక్యూరిటీ క్రమశిక్షణ సమయపాలన కలిగి ఉండాలని,ఆరోగ్యమే మహాభాగ్యం కనుక ఆరోగ్య నియమాలు పాటిస్తూ విధులు నిర్వహించాలని, అనారోగ్య సమస్యలు ఎదురైనప్పుడు జారీ చేసిన మెడికల్ కార్డ్ తో స్థానిక డిస్పెన్సరీ లో ప్రాథమిక చికిత్స పొందవచ్చు న్నారు. హెల్మెట్ లేకుండా ద్విచక్రవాహనం నడుపరాదని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో జూనియర్ ఇన్ స్పెక్టర్ పి.రాజయ్య, సీనియర్ అసిస్టెంట్ మహమూద్, ప్రైవేట్ సూపర్వైజర్ లింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జేఎన్టీయూ కళాశాలలో క్రీడా దినోత్సవం

**సూర్య,సెంటినరీ కాలనీ**



మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం క్రీడా దినోత్సవం నిర్వహించారు. కళాశాల వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు నిర్వహించిన స్పోర్ట్స్ అండ్ గేమ్స్ విజేతలకు ముఖ్యఅతిథిగా హాజరైన ప్రిన్సిపాల్ బి.విష్ణువర్ధన్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ యూనివర్సిటీ అనుబంధ కళాశాలల్లో ఎక్కడా లేని విధంగా మంథని కళాశాలలో క్రీడా సౌకర్యాలు ఉన్నాయన్నారు. వీటిని విద్యార్థులు సక్రమంగా వినియోగించుకోవడం లేదని, ప్రతి ఏటా ఆటలు ఆడే వారి సంఖ్య తగ్గుతూ వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కళాశాలకు విచ్చేసిన వైస్ ఛాన్సిలర్ అడిగిన వెంటనే మూడు షటిల్ బ్యాడ్మింటన్ కు సింథటిక్ కోర్టులు, కబడ్డీకి సింథటిక్ రబ్బరు మ్యాట్లు ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే బాలుర హాస్టల్ కు జిమ్ పరికరాలు వచ్చాయని వాటిని త్వరలోనే విద్యార్థులకు అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు. క్రీడా సౌకర్యాలు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా -ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమం ఫిజికల్ డైరెక్టర్ పింగళి కృష్ణారెడ్డి అధ్యక్షతన జరుగగా పిడి సునీల్ కుమార్, అధ్యాపక, నాన్ టీచింగ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతును రాజు చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

### - ఎంసీసీ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి

**సూర్య, చొప్పదండి**



పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుపుతున్న రైతు సంబరాలలో భాగంగా చొప్పదండి మండల కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎం, మంత్రి, ఎమ్మెల్యే చిత్ర పటాలకు పాలాభిషేకం చేసి అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతును రాజుగా చేయాలన్న గొప్ప సంకల్పంతో 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయల రైతు భరోసా నిధులు విడుదల చేసి 1 కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు రైతు భరోసా అందించిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానిదన్నారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తురి మహేష్, డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్,మాజీ కౌన్సిలర్ కొట్టె అశోక్,ఆత్మ చైర్మెన్ గుర్రం రాజేందర్ రెడ్డి,నాయకులు గుర్రం రమేష్, కదారి శంకర్,తోడేటి దేవిడ్,మావురపు రాములు,దుస కైలాషపతి, ఈర్ల స్వామి, పెరుమండ్ల రవీందర్,పతిపాక నరేష్,జక్కుల అనిల్, చుప్పా శ్రీనివాస్,చిలుమూల స్వప్న,గర్వకుర్తి సునీత,గ్రామ శాఖ అధ్యక్షులు సత్తు శ్రీనివాస్,మారం శ్రీనివాస్,పేరుక శ్రీనివాస్,హన్మంతు రెడ్డి,రెడ్డి సంఘం అధ్యక్షులు కొత్త దామోదర్ రెడ్డి,మారు తిరుపతి రెడ్డి,మచ్చ రమేష్,పెద్ది రాజేందర్,పెద్ది శ్రీనివాస్,పాలురి ప్రసాద్,కొట్టె చంద్రయ్య, కళ్యాణపు శ్రీనివాస్,సంబోజీ సునీల్, చన్ పాషా,బందారి రాజేష్,చాంద్ పాషా, బోడిగె తిరుపతి,నూనె చందు,రాజన్నల తిరుపతి, నరుకుల్ల గంగరాజు,వీకట్ల గంగారాజు,జహంగీర్,ఎండీ రజాక్,రైతులు పాల్గొన్నారు.

## ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు ఇంజనీరింగ్ లా కాలేజీలు

### - కృషిచేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ కి కృతజ్ఞతలు

### - కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సురేష్ గండికోట

**సూర్య, కరీంనగర్**




ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని శాతవాహన యూనివర్సిటీ పరిధిలో ఇంజనీరింగ్, లా కళాశాల నిర్వహణకు అనుమతించిన ముఖ్యమంత్రికి, మంత్రి మండలికి, కళాశాలల అనుమతి తీసుకురావడంలో ప్రత్యేక కృషి చేసిన కరీంనగర్ జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ కి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సురేష్ గండికోట ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇందులో భాగంగా ఇంజనీరింగ్ కళాశాలలో 240 అడ్మిషన్లు 4 కోర్సులు B.tech ECE , CSE , IT, B.Tech AI ప్రతి సెక్షన్ కు 60 సీట్లు మొత్తం 240, లా కోర్సు కు సంబంధించి LLB (60) మరియు LLM 60 సీట్ల చొప్పున ఈ విద్యా సంవత్సరం నుండి అందుబాటులోకి తీసుకొస్తున్నారు. దీనివల్ల ఇంజనీరింగ్ విద్య, లా విద్య అని అభ్యసించాలను కుంటున్న విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుంది. లా, ఇంజనీరింగ్ కళాశాలలో యూనివర్సిటీ పరిధిలో రావడం వల్ల భవిష్యత్తులో కరీంనగర్ జిల్లా శాతవాహన విశ్వవిద్యాలయం నుండి దేశానికి గొప్ప ఇంజనీర్లను న్యాయ వాదులను అందించే అవకాశం ఉంది కాబట్టి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కరీంనగర్ జిల్లాకి ఇంజనీరింగ్, లాక్ కళాశాలని మంజూరు చేసిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రికి, ఉప ముఖ్యమంత్రికి,మంత్రి మండలికి, ఉమ్మడి కరీంనగర్ జిల్లాకి తీసుకురావడానికి కృషిచేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ కి ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



## రైతు భరోసా నిధుల విడుదలతో రైతుల్లో ఎనలేని ఉత్సాహం

### - ముఖ్యమంత్రి,శ్రీధర్ బాబు, తుమ్మల చిత్రపటాలకు పాలాభిషేకం

**సూర్య, మంథని**

రైతు భరోసా నిధుల విడుదల రైతుల్లో ఎనలేని ఆనందం నింపిందని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. మంగళవారం సాయంత్రం రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా మంథని మండలం సూరయ్య పల్లి రైతు వేదిక వద్ద రైతు నాయకులు భీముని వెంకటస్వామి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ల చిత్రపటాలకు రైతులు, పలువురు నాయకులు పాలాభిషేకం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు వేదికలో వీడియోకాన్ఫరెన్స్ ద్వారా రైతులకు తన సందేశం ఇచ్చారు. అనంతరం కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా తొమ్మిది రోజుల్లోనే 9,000 కోట్లను బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేయడం విశేషమని అన్నారు. రైతు భరోసా తో రైతుల్లో భరోసా నిండిందని అన్నారు. ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని అమలు చేస్తున్న రైతు భరోసా పథకం నిధుల విడుదల ఈరోజుతో పూర్తయిందని తెలిపారు. ఈ సందర్భంగా రైతులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్జీటి సురేష్, ఏడిఏ అంజని మిశ్రా ఏవో నవ్య, టీజీఇఆర్సి మెంబర్ శశిభూషణ్ కాచే, ఏఎంసి మాజీ చైర్మన్ అజీమ్ ఖాన్, పిఏసిఎస్ డైరెక్టర్ కొత్త శ్రీనివాస్, ఆకుల రాజబాబు,నాయకులు మూల పురుషోత్తం రెడ్డి,గుండా పాపారావు, గుండా రాజు , కృష్ణ వంశీ, క్రాంతి, రవి, చాట్లపల్లి సంతోష్, గొల్లపల్లి శ్రీనివాస్, ఏఈవోలు,పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## యువత డ్రగ్స్ కోరల్లో చిక్కుకొని జీవితాలు నాశనం చేసుకోవద్దు

### - ఎస్ఐ రాజ్ కుమార్

**సూర్య, బోయినపల్లి**



మండలంలోని కొదురుపాక నర్సింగాపూర్ గ్రామంల్లోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు డ్రగ్స్ నిర్మూలన పై వ్యాసరచన పోటీలు. ఈ సందర్భంగా ఎస్సై రాజ్ కుమార్ మాట్లాడుతూ డ్రగ్స్ నిర్మూలన కొరకు విద్యార్థులకు అవగాహన కల్పించుటకు వ్యాసరచన పోటీలు, తరగతి గదిలో బోధించారు. ప్రధాన కూడల వద్ద డ్రగ్స్ నిర్మూలనకై పోస్టర్లు వేయడం జరిగిందని యువత డ్రగ్స్ బారినపడి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని ఈ సందర్భంగా ఆయన సూచించారు. వ్యాసరచన పోటీలో పలువురు విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఆరు గ్యారంటీ ల పేరుతో ప్రజలను మోసం చేశారు

**- ఈనెల 26న మండలంలో మహాధర్నా - మానకొండూరు మాజీ ఎమ్మెల్యే: రసమయి**

**సూర్య - మానకొండూర్ :**



ఆరు గ్యారంటీలతో ప్రజలను ఎన్నికల సమయంలో మభ్య పెట్టారని, ఎన్నికల హామీలను నెరవేరుస్తామని లేకుంటే తల నరుకుంటామని రేవంత్ రెడ్డి చెప్పారని మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పేర్కొన్నారు.మానకొండూరు మండలం కేంద్రంలో ఆయన మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలతో ప్రజలను మోసం చేశారని, నిరుపేదలకు ఇల్లు వస్తాయని కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మరని, సొంతింటి కల ఇండ్ల కొరకు ప్రజలు వేసి చూస్తున్నారని చెప్పారు. మానకొండూర్ నియోజకవర్గం దళిత నియోజకవర్గం అని ప్రతి ఒక్కరికి ఇల్లు రావాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ కమిటీలు వేసి కాంగ్రెస్ నాయకులను ఎంపిక బాధ్యతలు అప్పగించారని, ఎంపిక చేసిన లబ్ధిదారులతో గ్రామసభ పెట్టి నిరూపిస్తారని ప్రశ్నించారు, ఇందిరమ్మ కమిటీల దగ్గరికి వెళ్లి ప్రజలు ఇళ్లను కొనుక్కోవడం జరుగుతుందన్నారు.పార్టీ కండువా కప్పుకున్న వారికి ఇందిరమ్మ ఇండ్లను ఇస్తున్నారని చెప్పుకొచ్చారు.ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు ఊటూరు ఇసుక క్వారీ మీద ఉన్న ప్రేమ నియోజకవర్గ ప్రజల మీద లేదని అన్నారు. రైతు బీమా ద్వారా కేసీఆర్ రైతు కుటుంబాలకు భరోసా కల్పించారని, కాళేశ్వరం ప్రాజెక్టు రెండు పిల్లర్లను బాగు చేస్తే ఇప్పుడు ప్రతి ప్రాజెక్టులో నీరు ఉండేదని అన్నారు.కేసీఆర్ ఉన్నప్పుడు చెరువుల పండుగను జరుపుకున్నామని, ఇప్పుడు నీరు లేక ప్రజలు అల్లాడుతున్నారని తెలిపారు.ఈ నెల 26వ తేదీన అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని మానకొండూరు మండల కేంద్రంలో మహాధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి అర్హులైన లబ్ధిదారులందరూ ఈ మహా ధర్నాకు వచ్చి కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని ఆయన నియోజకవర్గ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల మాజీ జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, మండ లాధ్యక్షుడు తల్లపెల్లి శేఖర్ గౌడ్, రాష్ట్ర నాయక ులు దేవేందర్ రెడ్డి, పాశం అశోక్ రెడ్డి, శాతరాజు యాదగిరి, ఎరుకల శ్రీనివాస్ గౌడ్, గూడూరి సురేష్,దండబోయిన శేఖర్, కస్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి,పున్నం మల్లయ్య,పిట్టల మధు, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## స్వాదార్ హెూమ్, శిశు గృహ ,బాల సాధన్‌ను సందర్శించిన సీనియర్ సివిల్ జడ్జి

**సూర్య కరీంనగర్**



జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలకు అను గుణంగా, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రెటరీ, సీనియర్ సివిల్ జడ్జ్ కే వెంకటేష్ పట్టణంలోని స్వాదార్ హెూమ్ ను సందర్శించారు. స్వాధార్ హెూమ్ లో ఉన్న వారితో ముచ్చటించారు. విద్యార్థి దశలో చెడు అలవాట్లకు లోను కాకుండా ఉండాలని గంజాయి, ఇతర మత్తు పదార్థాలు అలవాటు పడి బంగారు భవిష్యత్తు ను పాడు చేసుకోవద్దని, చదువుకునే వయసులో ఆకర్షణకు లోనై చదువును పాడు చేసుకోవద్దని, కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు.స్వాధార్ హెూం తో పాటు పట్టణంలోని శిశు గృహ, బాల సదన్ ను సందర్శించారు. ఆహార పదార్థాలను నిలువచేసే గదులను తనిఖీ చేశారు ఆహార పదార్థాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.ఎలాంటి న్యాయపరమైన లేదా న్యాయ సేవ అవసరమైన సంప్రదించవలసిందిగా నిర్వాహకులను ఆదేశించారు.ఈ సందర్భంగా స్వాధార్ హెూమ్ లో పండ్ల పంపిణీ చేశారు.ఇట్టి కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జితో పాటు లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్ తణుకు మహేష్, స్వాధార్ హెూం, బాలసదన్ సిబ్బంది పాల్గొన్నారు.



## రైతులకు అండగా రేవంత్ సర్కార్

**- పెట్టుబడి భారం కాకుండా రైతు భరోసా**

**- ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్**

**- ముఖ్యమంత్రితో "రైతు నేస్తం" ముఖాముఖిలో పాల్గొన్న ఎమ్మెల్యే**

**సూర్య జగిత్యాల**

రైతులకు అండగా రేవంత్ సర్కార్ ఉందని, ఏ ఒక్క రైతుకు వ్యవసాయం భారం కాకుండా రైతు భరోసా అందిస్తుందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు.1600 రైతు వేదికల్లో 6లక్షల మంది రైతులతో ముఖ్యమంత్రి ముఖాముఖిగా రైతు నేస్తం కార్యక్రమం జగిత్యాల మండలం అంబారిపేట గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూరైతులకు అండగా రేవంత్ సర్కార్ ఉందని,రైతులను ఆర్థికంగా బలోపేతం చేసి, పెట్టుబడి భారం కాకుండా రైతు భరోసా రైతులతో పాటు యువకులు మహిళలకు అండగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.స్కిల్ యూనివర్సిటీతో యువకులకు నాణ్య మైన నైపుణ్య శిక్షణ ,మహిళలను అన్ని రంగాల్లో బలోపేతం చేసే దిశగా మహిళలు కు బస్సు లు,సోలార్ యూనిట్ లు, డ్రోన్ ల పంపిణీ కార్య క్రమం అన్నారు ఎమ్మెల్యే సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి రాజ్ కుమార్, ఎంపీడీవో విజయలక్ష్మి,మాజీ AMC ఛైర్మెన్ లు దామోదర్ రావు, నక్కల రవీందర్ రెడ్డి, mpo వాసవి, Ao వినీల, తిరుపతి నాయక్, apm గంగాధర్,మాజీ సర్పంచ్ గోడిసెల గంగాధర్, రాజేశ్వర్ రెడ్డి, మల్లేష్, నారాయణ,రాజీ రెడ్డి,ప్రవీణ్ రావు, కుసరి అనిల్,అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి మృతి

**సూర్య, హుజురాబాద్**



ఇటీవల హుజురాబాద్ మండలం కందుగుల గ్రామ శివారులో రోడ్డు ప్రమాదంలో గాయపడిన గుర్తు తెలియని వ్యక్తి చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందాడని హుజురాబాద్ టౌన్ సిఐ టి. కరుణాకర్ అన్నారు. ఈనెల 20న రాత్రి సాయిరాం రైస్ మిల్లు దగ్గరలో రోడ్డుపై మోటార్ సైకిల్‌తో రోడ్డుపై గాయాలతో పడి ఉన్నాడు. పరిసర ప్రాంతాల్లో ఉండే కార్మికులు చూసి 108లో చికిత్స నిమిత్తం హుజురాబాద్ కు తరలించారు. ప్రథమ చికిత్సకు వరంగల్ ఎంజిఎంకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందాడు. కాగా మృతుని వివరాలు తెలియదని, ఎవరికైనా తెలిసిన హుజురాబాద్ పోలీస్ స్టేషన్ కు తెలియజేయాలని కోరారు.




## ప్రభుత్వ విద్యకు చేటు తెచ్చే విధానాలెందుకు...?

**సూర్య, హుజురాబాద్**

అనేక సమస్యలతో కొట్టు మిట్టాడుతున్న ప్రభుత్వ విద్యారంగానికి చేటు తెచ్చే విధానాలెందుకు ప్రభుత్వం ముందుకు తీసుకుని వస్తుందని ఉపాధ్యాయ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. మంగళవారం హుజురాబాద్ పట్టణంలో డిటిఎఫ్ నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డిటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కన్వీనర్ పల్కల ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కార్పొరేటికరణను, కేంద్రికరణ ను ప్రోత్సహించే జాతీయ విద్యా విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం తిరస్కరించాలని అన్నారు. పాఠశాల విద్యా వ్యవస్థను ధ్వంసం చేసే 5о3о3о4 విధానాన్ని ప్రవేశ పెట్టె ఆలోచనను మానుకోవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తన బడ్జెట్ లో 10 శాతం, రాష్ట్ర బడ్జెట్ లో 20 శాతం నిధులు విద్యకు కేటాయించాలని, అన్ని ప్రాథమిక పాఠశాలలో ప్రమాణాలు గల పూర్వ, ప్రాథమిక విద్యను బోధించాలని, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను సెమి రెసిడెన్షియల్ పద్ధతిలో అన్ని వసతులు కల్పించాలని అన్నారు. కన్వీనర్ శ్రీరామ్ చక్రధర్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న బిల్లులను పిఆర్సిని వెంటనే అమలు చేయాలని, సంఖ్యతో సంబంధం లేకుండా ప్రతి తరగతికి ఒక ఉపాధ్యా యున్ని కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నెల 27 న హైదరాబాద్ లో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బండ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తిరుపతి రెడ్డి, వేల్పుల రత్నం, శంకర్, అల్లి శ్రీనివాస్, మల్లేశం, వెంకట్రాజం తదితరులు పాల్గొన్నారు.

## స్రవంతి సగరకి జిల్లా సగర సంఘం సత్కారం

**సూర్య, వీణవంక**



గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ పరిధిలోని భద్రకాళి దేవస్థానం కమిటి మెంబర్‌గా తెలంగాణ సగర సంఘం మహిళా అధ్యక్షురాలు గాండ్ల స్రవంతి సగర నియమితులైన విషయం తెలిసిందే. కాగా కరీంనగర్ సగర సంఘం జిల్లా అధ్యక్షుడు దేవునూరి శ్రీనివాస్ సగర, జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ట రాజు సగర, జిల్లా కోశాధికారి కాటిపెల్లి కుమారస్వామి సగర (బాబు) మంగళవారం స్రవంతి - విజేందర్ సగర దంపతులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పూల మొక్క అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... భద్రకాళి అమ్మవారి దీవెనలతో ఆమె మున్ముందు మరిన్ని పదవులను అలంకరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సగర సంఘం హన్మకొండ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు కొడిపాక గణేష్ సగర తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన

**సూర్య గంగాధర**



గంగాధర గ్రామంలోనీ జ్యోతిబాపూలే పాఠశాలలో గంగాధర ఎస్సై వంశీకృష్ణ పాఠశాల విద్యార్థులకు డ్రగ్స్ పట్ల,వాటి వినియోగం వల్ల కలిగే నష్టాలను జీవితంపై అవి చూపే ప్రభావం పట్ల మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డ్రగ్స్ నిర్మూలన అంశాలపై విద్యార్థులకు వ్యాసరచన, స్లోగన్ రచన పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. డ్రగ్స్ వాడకుండా ఉంటామని విద్యార్థుల చేత ప్రమాణం చేయించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు భరోసాతో రైతుల్లో ఆనందం

**- మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు**

**సూర్య - మానకొండూర్**

ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా రైతు భరోసా నిధులు విడుదల చేసి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసింది. కాగా టీపీసీసీ పిలుపుమేరకు మానకొండూర్ మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నందగిరి రవీంద్ర చారి ఆధ్వర్యంలో రైతు విజయోత్సవాలు నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, మానకొండూరు ఎమ్మెల్యే చిత్రపటాలకు నాయకులు పాలాభిషేకం చేశారు. బాణసంచా పేల్చి మిఠాయిలు పంపిణీ చేశారు.కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, రైతులు సంబరాలు నిర్వహించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ రైతు సంక్షేమానికి చిహ్నంగా మారిన "రైతు భరోసా" పథకంతో రాష్ట్రవ్యాప్తంగా రైతుల్లో ఆనంద సంబరాలు నెలకొన్నాయని వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు మర్రి ఓదెలు అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు భరోసా పథకాన్ని ప్రారంభించి ప్రతి ఒక్క రైతు గుండెల్లో గూడు కట్టుకున్నారని నాయకులు తెలిపారు.ఖరీఫ్ వ్యవసాయ సీజన్ ప్రారంభంలోనే రైతులకు ఆర్థిక సహాయాన్ని అందించడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగానికి మద్దతుగా నిలుస్తోందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్,ద్యావ శ్రీనివాస్ రెడ్డి, రామిడి తిరుపతి, బుర్ర శ్రీకాంత్ గౌడ్,కొండ్ర సురేష్,ఇర్ఫాన్,రాజయ్య, శ్రీనివాస్, సత్యనారాయణ,దేవయ్య,వెంకటేష్, నరేష్,ప్రేమ్ కుమార్, మహేందర్, సంతోష్, తదితరులు ఉన్నారు.



## ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు ఇంజనీరింగ్, లా కాలేజీలకు

# కృషిచేసిన ముఖ్యమంత్రి, మంత్రి పొన్నం ప్రభాకర్ కి కృతజ్ఞతలు

**- కాంగ్రెస్ నాయకులు అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి**

**సూర్య కరీంనగర్**

హుస్నాబాలోని ఇంజనీరింగ్ కళాశాలకు కోర్సుల కేటాయించినందుకు, శాతవాహన విశ్వవిద్యాలయంలో లా కోర్సులను ప్రవేశపెట్టినందుకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, కృషిచేసిన రవాణ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కి కాంగ్రెస్ నాయకులు,ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేసినారు.అదే విధంగా మంత్రివర్గంలో తనకంటూ ప్రత్యేకతను చాటుకుంటూ నియోజకవర్గ అభివృద్ధికి నాందిగా ఎన్నో విశిష్టమైన సేవలను అందిస్తూ ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకుంటున్న రవాణ, బీసీ సంక్షేమ శాఖ మాత్యులు ప్రభాకర్ గౌడ్ హుస్నాబాద్ లో ప్రతిపాదిత ఇంజనీరింగ్ కళాశాలలో కోర్సులు కేటాయింపుకై అహర్నిశలు కృషిచేసి కోర్సుల అమలను పరచడానికి ప్రణాళికలు రూపొందించడం హర్షించదగ్గ విషయమని తెలుపుతూ అదే విధంగా కరీంనగర్ లో ఉన్న ప్రతిష్టాత్మక శాతవాహన యూనివర్సిటీకి సైతం లా కోర్సులను ప్రవేశపెట్టడానికి వారు చేసిన కృషి మరియు ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవను అభినందించారు.ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించడం జరుగుతుందని,



విద్యా సంస్థల పటిష్ట పరచడానికి నిధులు కేటాయిం చడం జరుగుతుందని వారు తెలిపిన విషయం విదితమే మరి ఇచ్చిన మాట ప్రకారం నేడు సాకారం చేయడం చాలా అభినందనీయమని తెలుపుతూ ఈ విధంగా విద్యారంగా అభివృద్ధికి తాము ఎల్లప్పుడూ ముందంజలో ఉంటామని, ముఖ్యమంత్రి అనుసరిస్తున్న పలు విద్యావిధానాలకు తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఆశాభావం వ్యక్తం చేసారు.



## అల్లూరులో రైతు భరోసా సంబరాలు

**- రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ ఆదేశాల మేరకు**

**సూర్య యైటింక్లైన్ కాలనీ**

8 ఇంక్లైన్ కాలనీ లో 18వ డివిజన్ అల్లూరులో రైతులు సబురాలు చేసుకున్నారు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు భరోసా పథకం ద్వారా రైతుల ఖాతాలో 12వెల రూపాయలు జమ చేసిన సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా స్థానిక రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు 18వ డివిజన్ అల్లూరు గ్రామంలో రైతులందరు 18వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మార్కా రాజు ఆధ్వర్యంలో రైతు భరోసా సబురాలు నిర్వహించడం జరిగింది. దీనికి ముఖ్య అతిధిగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మరెల్లి రాజిరెడ్డి పట్టణ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ గుండేటి విచ్చేసి రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం 9,000 కోట్లు తొమ్మిది రోజుల్లో రైతులకు ఖాతాలో ఎకరాకు 12వెల రూపాయలు జమ చేసింది. ఇంకా రైతుల కోసం మరెన్నో పథకాలను రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతుందని, కాంగ్రెస్ పార్టీకి ఎప్పుడు రైతులు అండగా ఉండాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు రైతుల పక్షంగా పనిచేస్తుందని,రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని మాట్లాడారు. ఈ క్యారిక్రమంలొ పట్టణ అధ్యక్షులు గుండేటి రాజేష్ ,చాట్ల సదానందం,బెల్లంకొండ విజేందర్ రెడ్డి, అనుము రాములు, మెరుగు రాజేశం, అల్లురు గ్రమ రైతులు గుర్రం రాజయ్య, మరెల్లి రాంరెడ్డి, నారాయణ రెడ్డి, మల్ల రెడ్డి, బాధ శంకరు, బాధ రాములు దుర్గం సమ్మయ్య, అరెల్లి శ్రీనివాస్ , మునిమడుగుల మల్లేష్ , పొన్నగంటి రమేష్, బాధే ప్రేమ్, బాధె పోశం, దుర్గం కోసం,హంసరాజు, రాయ మల్లు , గుడిసెలు లింగయ్య, పొన్నం రాజబాబు , కోరండ్ల తిరుపతిరెడ్డి, పొన్నగంటి సంతోష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కస్తూర్బా బాలికల విద్యాలయంలో రెండు వంట మనుషుల సహాయ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లో ఇద్దరూ వంట మనుషుల సహాయకుల పోస్టుల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కాల్వ శ్రీరాంపూర్ మండల విద్యాధికారి సిరిమల్ల మహేష్ తెలిపారు. వంట సహాయకుల రెండు పోస్టుల కు పూర్తిస్థాయిలో కాంట్రాక్ట్ ప్రాతిపదికన అర్హత కలిగిన మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఈనెల 25, 26న స్వీకరించనున్నట్లు ఆయన తెలిపారు. జనరల్ మహిళ ఒకటి, బీసీ ఏ మహిళ ఒకటి చొప్పున రెండు పోస్టులు ఖాళీ ఉన్నట్లు తెలిపారు.ఈ పోస్టులకు శ్రీరాంపూర్ మండలంలో నివసిస్తున్న పదవ (10 ) వ తరగతి ఉత్తీర్ణత పొంది,18 సంవత్సరాలు నిండిన మహిళ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.మహిళా అభ్యర్థులు తమ యొక్క బయోడేటా ఫారం తో పాటుగా ఆధార్, కులము, నివాసము ధ్రువీకరణ పత్రాలతో పాటుగా పదవ తరగతి ( 10 ) వ తరగతి ఉత్తీర్ణత సర్టిఫికెట్ మరియు స్టడీ కండక్టు సర్టిఫికెట్స్ జత చేసి కస్తూర్బా గాంధీ పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ప్రభుత్వ గుర్తింపు పొందిన హాస్టల్, గురుకులం, రెసిడెన్షియల్ పాఠశాలల్లో వంట పని చేసిన అనుభవం గలవారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని మండల విద్యాధికారి మహేష్ తెలిపారు.

## నిమ్స్ లో న్యూ లేబర్ కోడ్స్ పై శిక్షణ కార్యక్రమం ప్రారంభం

**సూర్య సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ 2 ఏరియాలోని నర్గుండ్కర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో పర్సనల్ విభాగం అధికారులకు ఈ నెల 24,25 వ తేదీల్లో “న్యూ లేబర్ కోడ్స్” అనే అంశంపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆర్జీ రీజియన్ సేఫ్టీ జనరల్ మేనేజర్ సుంకరి మధుసూదన్ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. హిందుస్థాన్ అకాడమీ ఆఫ్ లా విశాఖపట్నం నుండి ప్రముఖ న్యాయవాది వి. పార్వతీశం ఎక్స్టర్నల్ ఫ్యాకల్టీగా హాజరై, రెండు రోజులపాటు న్యూ లేబర్ కోడ్స్ ముఖ్య అంశాలపై సమగ్రమైన అవగాహన కల్పిస్తారు. నూతన లేబర్ కోడ్స్ అనేవి కార్మికుల హక్కులు, నిబంధనలు మరియు పరిశ్రమల బాధ్యతల విషయంలో పెరుగుతున్న పారదర్శకతను ప్రతిబింబిస్తున్నాయి. పర్సనల్ విభాగం అధికారులకు ఈ కోడ్స్ పట్ల పూర్తిగా అవగాహన కలిగి ఉండటం ద్వారా సంస్థలో తగిన విధానాలు అమలు చేయడానికి వీలు కలుగుతుందని ఆర్జీ రీజియన్ సేఫ్టీ జనరల్ మేనేజర్ సుంకరి మధుసూదన్ గారు అన్నారు. ఈ నూతన కోడ్స్ పై స్పష్టమైన అవగాహన వల్ల న్యాయపరంగా, పరిపాలన దృష్ట్యా మరియు వ్యావహారికంగా దోహదపడుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేట్ ఏజీఎం జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎంలు అరవింద్ రావ్, ఎస్.రమేష్, కిరణ్ కుమార్, అనిల్ కుమార్, డిజిఎం సిమ్ టార్స్ విజయ్ కుమార్, వివిధ ఏరియాల నుంచి వచ్చిన పర్సనల్ విభాగం అధికారులు పాల్గొన్నారు

## 8వ కాలనీ నూతన మండల కమిటీ గా ప్రకటించిన జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి.

**- బీజేపీ యైటింక్లైన్ కాలనీ మండలం ప్రధాన కార్యదర్శి గా ఆకుల కుమార్ గౌడ్**

**సూర్య యైటింక్లైన్ కాలనీ**



8వ కాలనీ మండలంలో 45మందితో జాబితా ని తయారు చేసి మండల అధ్యక్షుడు ఆకుల శశికుమార్ జిల్లా అధ్యక్షులకు పంపగా మంగళవారం నూతన కమిటీ ని జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి ప్రకటించడం జరిగింది.

ఉపాధ్యక్షులు జంజర్ల శ్రీనివాస్,బద్రి మౌనిక,భూక్యా సావిత్రి,కంచర్ల రాజేశం.

ప్రధానకార్యదర్శులు ఆకుల కుమార్ గౌడ్, బాదే క్రాంతి కుమార్. కార్యదర్శులు పోట్ల శశాంక్,తిప్పారపు శిరీష, అంకం కుమార్,చెట్టిపాలెం నాగేందర్. కోశాధికారి మండ సాయి ప్రణీత్ లను నియమించడం జరిగిందన్నారు.ఈ యొక్క మండల కమిటీ 3సంవత్సరాల కాలంగా కొనసాగుతుందన్నారు.8వ కాలనీ లోని అన్ని డివిజన్ల లో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పేర్కొన్నారు.ఈ యొక్క నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి ,రామగుండం నియోజకవర్గ ఇంచార్జి కందుల సంధ్యా రాణి ,మాజీ ఎమ్మెల్యేలు గుజ్జుల రామకృష్ణారెడ్డి,కాశీపేట లింగయ్య ,బీజేపీ సీనియర్ నాయకులు మెరుగు హన్మంత్ గౌడ్ ,మూకిరి రాజు కృతజ్ఞతలు తెలిపారు.

## రైతు కళ్ళలో ఆనందం చూడడమే ప్రభుత్వ లక్ష్యం..

**- తొమ్మిది రోజుల్లో 9వేల కోట్ల రైతు భరోసాపై హర్షం**

**- గోరంటాలలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం**

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హమీద్**

**సూర్య గంభీరావుపేట**



రైతు కళ్ళలో ఆనందం చూడడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తొమ్మిది రోజుల్లో 9వేల కోట్ల రైతు భరోసా చారిత్రాత్మకమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హమీద్ పేర్కొన్నారు. గంభీరావుపేట మండలం గోరంటాల గ్రామంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి రైతులు స్థానిక నాయకులతో కలిసి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభ్యున్నతి కోసం రైతు భరోసా 15 ఎకరాల లోపు రైతుల బ్యాంకు ఖాతాలో డబ్బులు జమ చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాట నరసయ్య జిల్లా ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి మూల రామచంద్ర రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఫ్యాక్స్ డైరెక్టర్లు రైతులు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక రవాణా యజమాన్యంతో సమావేశం..

**- ఎంపీడీవో భీమ జయశీల**

**సూర్య బోయినపల్లి..**



మండలంలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు గ్రామాల వారిగా ఇసుక రవాణా యజమానులతో మంగళవారం సమావేశం లో మాట్లాడి ధర నిర్ణయించినట్లు ఎంపీడీవో భీమ జయశీల తెలిపారు. మల్కాపూర్ ,అనంతపల్లె, కోరం, దుంద్రపెల్లి గ్రామాలకు (6 %ఎబ ఏం%) ట్రిప్ 3000 రూపాయలు, మిగతా 15 గ్రామాలకు 2000 రూపాయల చొప్పున ధర నిర్ణయించినట్టు తెలిపారు. వెంకట్రావుపల్లి, కొత్తపేట ,మల్లాపూర్, మాన్వాడ గ్రామాలకు రోజువారి చెల్లుబతాయి ధరలు ఇసుక అందించాల్సిందిగా తెలిపారు. ఇట్టి దారులను అతిక్రమించిన ట్రాక్టర్ యజమానియం పై తగు చర్యలు తీసుకోబడతాయని ఎంపీడీవో సూచించారు.

## మండల కేంద్రంలో రైతు భరోసా సంబరాలు.

**- సీఎం మంత్రి ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం..**

**సూర్య బోయినపల్లి ..**



మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు భరోసా సంబరాల కార్యక్రమం ఘనంగా నిర్వహించరు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు మండల రైతులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ , ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటాలకు పాలాభిషేకం చేసి టపాసులు కాల్చి స్వీట్లు పంచరు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీఎంస్ చైర్మన్ ముదిగంటి సురేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, జిల్లా బీసీ సెల్అధ్యక్షులు కుస రవీందర్, సెస్ డైరెక్టర్ కొట్టేపల్లిసుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బీమ్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి పులి లక్ష్మీపతి గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఎండి బాబు,మెరుపుల మహేష్, బలగోని వెంకటేష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎనుగుల కనకయ్య, జంగం అంజయ్య, కట్ట లచ్చయ్య, మండల కాంగ్రెస్ నాయకులు పిట్టలరమేష్, లేగల దేవయ్య, ఏమి రెడ్డి సురేందర్ రెడ్డి, వంగపెల్లి సత్యనారాయణ రెడ్డి, నాగుల వంశీ, మొండయ్య, జాగిరి వెంకటేష్, రఫిక్ నజీర్, ఎండి మమ్మద్, కొలుపుల ప్రవీణ్, పెండ్యాల శ్రీనివాస్ రెడ్డి,మైపాల్ రెడ్డి నక్క శ్రీకాంత్, దూస జనార్ధన్, కట్ట బాబు, కొత్తూరి మహేందర్, అంజిరెడ్డి. బోయిని.మల్లేశం. కొప్పుల. నగేష్. ప్రశాంత్, పెంతాల, మహేందర్ కాంగ్రెస్ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్ లో రైతు భరోసా సంబరాలు

**సూర్య- సుల్తానాబాద్**



కాంగ్రెస్ ప్రభుత్వం 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలను రైతు భరోసా ద్వారా రైతుల ఖాతాల్లో జమ చేయడం పట్ల సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులు సంబరాలు జరుపుకున్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మండల కేంద్రంలో టపాసులు పేల్చి, స్వీట్లు పంపిణీ చేసుకొని నృత్యాలు చేస్తూ ఉత్సాహంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిలుక సతీష్, ధన్నాయక్ దామోదర్ రావు, బిరుదు కృష్ణ, అమిరుశెట్టి రాజలింగం, పన్నాల రాములు, మేకల పోచాలు, మూల సత్యం గౌడ్, పొన్నం చంద్రయ్య గౌడ్, టీకే ప్రభాకర్, బండారి రమేష్ , గడ్డం అనిల్ లతో పాటు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.